జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 4 సంచిక 81 | హైదరాబాద్, జనవరి 09 శనివారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

## 9న కలెక్టర్లతో కేసీఆర్ సమావేశం



హైదరాబాద్, జనవరి 08, ప్రజాపాలన :ఈ నెల 11న ఉదయం 11.30 గంటల నుండి ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు రాష్ట్ర మంత్రులు, అన్ని జిల్లాల కలెక్టర్లతో ప్రగతి భవన్ లో సమావేశం కానున్నారు. రెవెన్యూ, పంచాయతిరాజ్ శాఖ, మున్సిపల్ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, విద్యా శాఖ, అటవీ శాఖలతో పాటు ఇతర శాఖల ముఖ్యమైన అంశాలపై ఈ సమావేశంలో చర్చించి నిర్ణయాలు తీసుకుంటారు. రెవెన్యూకు సంబంధించిన అంశాలపై ముఖ్యమంత్రి ఇటీవల ప్రగతిభవన్ లో సీనియర్ అధికారులు, కొంత మంది కలెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఆ సమావేశంలో రెవెన్యూకు సంబంధించి పరిష్కరించాల్సిన కొన్ని అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. 11వ తేది నాడు జరిగే సమావేశంలో రెవెన్యూకు సంబంధించిన అంశాలను కూలంకషంగా చర్చిస్తారు. పెండింగ్ మ్యుటేషన్లు, సాదా బైనామాల క్రమబద్ధీకరణ, ట్రిబ్యూనల్ల ఏర్పాటు, పార్ట్.బి. లో చేర్చిన అంశాల పరిష్కారం తదితర విషయాలపై సమాశంలో చర్చిస్తారు. రెవెన్యూకు సంబంధించిన అన్ని అంశాలను సత్వరంగా పరిష్కరించేందుకు మిగతా 2లో..

## 11న ముఖ్యమంత్రులతో మోదీ భేటీ



న్యూఢిల్లీ, జనవరి 8 (ప్రజా పాలన) : కరోనా వ్యాక్సిన్ పంపి ణీ నేపథ్యంలో ఈ నెల 11న సోమవారం ప్రధాని నరేంద్ర మోదీ అన్ని రాష్ట్రాల ముఖ్యమం త్రులతో భేటీకానున్నారు. వీడి యోకాన్ఫరెన్స్ ద్వారా సాయంత్రం 4 గంటలకు సమావేశం జరు గుతుందని అధికార వర్గాలు తెలి పాయి. ఇప్పటికే కరోనా వ్యాక్సిన్ పంపిణీపై కేంద్ర ప్రభుత్వం ఏర్పా ట్లను పూర్తి చేసింది. టీకా పంపిణీ, కోల్డ్ స్టోరేజీల ఏర్పాటు వంటి ప్రధాన అంశాలపై ప్రధాని మోదీ చర్చించనున్నట్లు సమాచారం. ఇప్పటికే డ్రగ్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా సీరం ఇనిస్టిట్యూట్ కొవిషీల్డ్, భారత్ బయోటెక్ కొవాగ్జిన్ వ్యాక్సిన్లకు దేశంలో అత్యవసర వినియోగానికి అనుమ తి ఇచ్చిన విషయం తెలిసిందే. టీకా పంపిణీకి సంబంధించి శుక్రవారం కేంద్రం మరోసారి దేశ వ్యాప్తంగా డ్రై రన్ నిర్వహించింది. తొలి దశలో 30 కోట్ల మంది ఫ్రంట్‌లైన్ వారి యర్స్, ఆరోగ్య కార్యకర్తలు, వృద్ధులకు ఇవ్వాలని యోచిస్తోంది.

ఇదిలా ఉండగా.. జనవరి 13 నుంచి దేశవ్యాప్తంగా కరోనా వ్యాక్సినేషన్ ప్రక్రియను ప్రారం భిం చేందుకు కేంద్ర ఆరోగ్యశాఖ ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసింది. ఇప్పటికే దేశంలో కర్నాల్, ముంబై, చెన్నై, కోల్‌కతా నగరాల్లోని 37 స్టోరేజ్ సెంటర్లలో వ్యాక్సిన్ నిల్వలకు సంబంధించిన ఏర్పాట్లను కేంద్రం పూర్తి చేసింది.

## అగ్రరాజ్య చరిత్రలో క్యాపిటల్‌పై హింసాత్మక ఘటన

**ఆందోళనకారులను నిలువరించేందుకు పోలీసులు తుపాకులు, బాష్పవాయువు ప్రయోగం**



వివరాలు 2లో..

## రద్దు'కే రైతన్నలు.. కష్టమన్న కేంద్రం

### కొనసాగుతున్న ప్రతిష్టంభన:15న మళ్లీ చర్చలు

న్యూఢిల్లీ, జనవరి 08, ప్రజాపాలన :వ్యవసాయ చట్టాలపై కేంద్రం, రైతుల మధ్య ప్రతిష్టంభన కొనసా...గుతూనే ఉంది. చట్టాలను రద్దు చేయాల్సిందేనని అన్నదాతలు పట్టుబట్టగా.. అది మాత్రం కుదరదని కేంద్రం చెబుతోంది. దీంతో ఎనిమిదో విడత చర్చలు కూడా ఫలించలేదు. చట్టాలను ఉపసంహరించుకుంటేనే తాము ఇళ్లకు వెళ్తామని రైతులు ఘంటాపథంగా చెబుతున్నారు. దీంతో తదుపరి దఫాహొచర్చలను జనవరి 15వ తేదీకి వాయిదా వేశారు.నూతన సాగు చట్టాలను వ్యతిరేకిస్తూ ఉద్యమం చేస్తున్న41 రైతు సంఘాల ప్రతినిధులతో కేంద్ర మంత్రులు నరేంద్రసింగ్ తోమర్, పీయూష్ గోయల్, సోమ్ ప్రకాశ్ శుక్రవారం మధ్యాహ్నం సమావేశమయ్యారు. అయితే చర్చలు ప్రారంభమైన కాసేపటికే ఇరు వర్గాలు తమ డిమాండ్లపై వెనక్కి తగ్గలేదు. కొత్త చట్టాలను దేశ ప్రజలందరి కోసం తీసుకొచ్చామని, ఇవి ఏ ఒక్క రాష్ట్రానికి పరిమితం కావని మంత్రుల బృందం తెలిపింది. చట్టాలను రద్దు చేయడం కుదరదని చెప్పినట్లు సమాచారం. 'చట్టాలను రద్దు చేయలేం. కావాలంటే మీరు సుప్రీంకోర్టు వెళ్లొచ్చు. ఈ చట్టాలు అక్రమమని న్యాయస్థానం చెబితే మేం ఉపసంహరించుకుంటాం. ఒకవేళ చట్టబద్ధమైనవేనని తీర్పు వస్తే మీరు ఉద్యమాన్ని విరమించుకోవాలి' అని మంత్రుల బృందం రైతులకు వివరించినట్లు విశ్వసనీయ వర్గాలు పేర్కొన్నాయి.హొఅయితే ఇందుకు రైతు నాయకులు అభ్యంతరం తెలిపినట్లు తెలుస్తోంది. సుప్రీం ప్రక్రియకు చాలా సమయం పడుతుందన్న రైతు ప్రతినిధులు.. చట్టాలను రద్దు చేయాల్సిందేనని పట్టుబట్టారు. 'చట్టాలను వెనక్కి తీసుకుంటేనే వేం ఇళ్లకు వెళ్లిపోతాం' అని రైతులు చెప్పినట్లు సదరు వర్గాలు తెలిపాయి.

**ఏకాభిప్రాయం కుదరలేదు: తోమర్**

రైతు సంఘాల ప్రతినిధులతో జరిగిన చర్చల్లో ఏకాభిప్రాయం కుదరలేదని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్రసింగ్ తోమర్ అన్నారు. చట్టాలు రద్దు చేయడం తప్ప మరో ప్రత్యామ్నాయం చెప్పాలని రైతులను కోరామన్నారు. దేశంలో చాలా మంది చట్టాలను సమర్థిస్తున్నారని, రైతులతో మరోసారి ఈ నెల 15న చర్చలు జరుపుతామని మంత్రి తెలిపారు.

**ప్రజాస్వామ్యం అపహాస్యం: రైతులు**

"కేంద్రం ఇవాళ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసింది. చర్చల్లో సాగు చట్టాల రద్దు కుదరని చెప్పింది. ఇతర రైతు సంఘాలు సాగు చట్టాలకు మద్దతు ఇస్తున్నాయి. కాబట్టి చట్టాలను వెనక్కి తీసుకోలేమని చెప్పింది. సుప్రీంకోర్టు నిర్ణయానికే వదిలేస్తే మంచిదని బాధ్యతారాహిత్యంగా వ్యవహరించింది. చర్చలు జరుగుతున్న వేళ కేంద్రం మధ్యలో తప్పుకొని సుప్రీంకోర్టు తేలుస్తుందని అనడం దేనికి నిదర్శనం? సాగు చట్టాల రద్దు తప్ప మరేదీ ఆమోద యోగ్యం కాదని చెప్పాం. సాగు చట్టాలు రద్దు చేస్తేనే ఆందోళన విరమిస్తాం" అని అఖిల



భారత రైతు పోరాట సమన్వయ సమితి నేత కవిత కురుగంటి అన్నారు.

హాలు నుంచి వచ్చేసిన మంత్రులు రైతులు తమ డిమాండ్లపై వెనక్కి తగ్గకపోవడంతో కేంద్ర మంత్రులు సమావేశ గది నుంచి బయటకు వచ్చేశారు. అధికారులతో సంప్రదింపులు జరిపారు. అదే సమయంలో రైతు సంఘాల నేతలు గదిలో మౌనం పాటించారు. 'విజయం లేదా వీరమరణం' అనే రాసి ఉన్న పేపర్లు పట్టుకుని నిరసన తెలిపారు. అంతేగాక, భోజనం చేసేందుకు కూడా రైతులు నిరాకరించారు. భోజన విరామ సమయంలోనూ సమావేశ గదిలోనే ఉండిపోయారు.

## ప్రతి పక్షాలవి నిరాధారమైన ఆరోపణలు-దయాకర్‌రావు



వరంగల్,జనవరి 08, ప్రజాపాలన : ప్రతి పక్షాలు చేసే ఆరోపణలన్నీ నిరాధారమైనవేనని వాటిని ఎవరూ నమ్మవద్దని పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ అన్నారు. అలాగే 24వ డివిజన్‌లో కార్పొరేటర్ ఆశ్రిత విజయరాజ్, ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ అనేక అభివృద్ధి పనులు చేశారని అన్నారు. వరంగల్ అర్బన్ జిల్లా గ్రేటర్ మున్సిపల్‌కార్పొరేషన్ పరిధిలోని 24వ డివిజన్‌లో మంత్రి ఎర్రబెల్లి ప్రభుత్వ విప్ వినయ్‌భాస్కర్‌తో కలిసి ప్రజా సంక్షేమ ప్రగతి యాత్ర లో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ , మంత్రి కేటీఆర్ గ్రేటర్ వరంగల్ మున్సిపల్‌కార్పొరేషన్ అభివృద్ధికి అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తున్నారని తెలిపారు. కరోనా కష్టం వచ్చినా , ఏ విపత్కర పరిస్థితి ఎదురైనా ప్రజల మధ్యలో ఉండేది టీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు, స్త్రీ శిశుసంక్షే సంస్థ మాజీ ఛైర్మన్ గుండు సుధారాణి పాల్గొన్నారు.

## అమెరికా చరిత్రలో చీకటి రోజు..!

### ట్రంప్ ధిక్కార ఫలితమేనన్న బైడెన్

వాషింగ్టన్,జనవరి 08, ప్రజాపాలన :అమెరికా పార్లమెంటుపై ట్రంప్ మద్దతుదారులు జరిపిన దాడి ఘటన నిజంగా అమెరికా చరిత్రలోనే చీకటి రోజని, అమెరికా ప్రజాస్వామ్యంపై ఇది ఊహించని దాడి అని నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన జో బైడెన్ పేర్కొన్నారు. ట్రంప్ చేసిన ప్రజాస్వామ్య ధిక్కార ఫలితమే హింసాత్మక ఘటనలకు కారణమని స్పష్టంచేశారు. క్యాపిటల్ భవనం వద్ద జరిగిన అల్లర్లు వారి అసమ్మతి, ఆందోళన, నిరసనలు కావని.. అవి నిజంగా గందరగోళ పరిచే అల్లర్లేనని జో బైడెన్ పేర్కొన్నారు. డెలావెర్‌లోని విల్మింగ్‌టన్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బైడెన్ ఈ విధంగా మాట్లాడారు.

క్యాపిటల్ ఘటనలో పాల్గొన్న వాళు నిజంగా నిరసనకారులు కాదని, వాళ్లని అలా పిలవద్దని బైడెన్ స్పష్టంచేశారు. వారిని అల్లరి మూకలు, తిరుగుబాటుదారులు, ప్రాంతీయ తీవ్రవాదులని పేర్కొన్న బైడెన్, ఇది నిజంగా ఊహించని పరిణామమన్నారు. మరోసారి ఇలాంటివి చోటు చేసుకోకూడదని ఆశిస్తున్నామని, అయితే, ఇలాంటి పరిస్థితి వస్తుందని ముందే గ్రహించామని చెప్పారు. గడిచిన నాలుగు ఏళ్లుగా ఇక్కడి ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, చట్టాలు ఇలా ప్రతిదానిపై ట్రంప్ ధిక్కారానికి పాల్పడుతున్నట్లు తెలుస్తూనే ఉందని బైడెన్ వెల్లడించారు. పదవి చేపట్టిన ఆరంభం నుంచే డొనాల్డ్ ట్రంప్ అమెరికాలో అన్ని వ్యవస్థలపైనా దాడిని మొదలుపెట్టారని, ప్రస్తుతం క్యాపిటన్ హిల్ ఘటనతో అది



పరాకాష్ఠకు చేరిందని జో బైడెన్ ఘాటుగా విమర్శించారు. అంతేకాకుండా కరోనా వైరస్ మహమ్మారిని లెక్కచేయకుండా ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్న దాదాపు 16కోట్ల మంది గళాన్ని ట్రంప్ మద్దతు దారులు అణచివేసే ప్రయత్నం చేశారని బైడెన్ స్పష్టంచేశారు.



# కార్పొరేటర్లకు కొమ్ము కాసేలా రైతు చట్టాలు

## రైతు వ్యతిరేక చట్టాలు వెంటనే రద్దు చేయాలి

## ఐకెఎస్ రాష్ట్ర నాయకుడు శోభన్ నాయక్

ఆసిఫాబాద్, జనవరి 08, ప్రజాపాలన :కేంద్రం తీసుకువచ్చిన 3 రైతు చట్టాలు కార్పొరేటర్లకు కొమ్ముకాసేలా ఉన్నాయని వీటిని వెంటనే రద్దు చేయాలని ఏ ఐ కె ఎస్ రాష్ట్ర నాయకుడు శోభన్ నాయక్ డిమాండ్ చేశారు. రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ తో జనవరి 1న సంగారెడ్డి నుండి చేపట్టిన రైతు జాతా శుక్రవారం జిల్లా గుండా మంచిర్యాలకు వెళ్ళింది. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని సబ్ జైలు వద్ద సిఐటియు, సిపిఐ (ఎం), టీఏజీఎస్ తో పాటు ఇతర ప్రజా సంఘాలు రైతు జాతా సభ్యులకు ఘన స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కేంద్రంలోని జిల్లా కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి అక్కడి నుండి కొమరం భీమ్ చౌక్ మీదుగా అంబేద్కర్ చౌక్ వద్దకు చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, అనంతరం వివేకానంద చౌక్ వద్ద రాష్ట్ర నాయకులు ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శోభన్ నాయక్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ఎంతో గొప్పగా చెప్పుకుంటూ తీసుకువచ్చిన వ్యవసాయ బిల్లులు రైతులకు వ్యతిరేకంగా ఉన్నాయన్నారు. దేశవ్యాప్తంగా బిల్లుకు వ్యతిరేకంగా రైతులు నిరసన కార్యక్రమాలు చేస్తున్నప్పటికీ బీజేపీ ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. ఢిల్లీలో నిరసనలు ఆకాశాన్ని అంటుతున్నాయని అయినప్పటికీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తనట్టు ఉందని ఎద్దేవా చేశారు. సరళతరం విధానం అని చెబుతూ ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు చట్టాల వల్ల వ్యవసాయం పూర్తిగా కార్పొరేటర్ల చేతుల్లోకి వెళ్లి పోనుఉందని అన్నారు. ఢిల్లీలో గడ్డకట్టే చలిలో మొక్కవోని ఆత్మవిశ్వాసంతో రైతులు దీక్షలు చేస్తున్నారని ఇప్పటికే 40 మందికి పైగా రైతులు చనిపోయినప్పటికీ దీనిపై పట్టించుకోవడం లేదన్నారు. రైతులు తమకు పండిన పంటను ఎక్కడైనా అమ్ముకోవచ్చని అంత సరళతరమైన చట్టాన్ని తీసుకు వచ్చామని బిజెపి ప్రభుత్వం చెబుతోందని కానీ, మద్దతు ధర ప్రభుత్వమే పెట్టాలని ఎక్కడ కూడా చట్టంలో చెప్పలేదని అన్నారు. దీనివల్ల రైతు పండించిన దళారులకు లేదా ప్రైవేటు అమ్ముకోవాల్సిన పరిస్థితి వస్తుందని ప్రైవేటు వ్యాపారస్తులు ఏకమైతే రైతు నష్టపోవాల్సిన పరిస్థితి దాపురిస్తుందన్నారు. అలాగే మోడీ ఉత్పత్తులనే రైతులు తప్పనిసరిగా మధ్య దళారులకే వారి ఉత్పత్తులు అమ్ముకోవాల్సి ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఒకే దేశం, ఒకే మార్కెట్, ఒకే పన్ను, ఒకే విద్యా విధానం, ఒకే విద్యుత్ విధానం, ఒకే వ్యవసాయ విధానం ప్రభుత్వం ఫెడరల్ రాజ్యాంగానికి విరుద్ధంగా చట్టాలు తీసుకువస్తుందని ఆక్షేపించారు. కేంద్రంలో ప్రస్తుతం జరుగుతున్న రైతు ఉద్యమానికి ఒకవైపు చర్చలు జరుపుతూనే మరోవైపు కేంద్రం కాలయాపన చేస్తోందని అన్నారు. విద్యుత్ సవరణ బిల్లుల పేరుతో వినియోగదారులపై అదనపు భారం మోపడానికి కేంద్రం ఆలోచిస్తోందని ఆరోపించారు నిత్యావసర వస్తువుల చట్టం సవరించడం తో కార్పొరేట్ వ్యాపారస్తులు నిత్యావసర



వస్తువులు నిల్వ చేసుకునే వెసులుబాటు వస్తుందని, దీనివల్ల వినియోగదారుడు నష్టపోవాల్సి వస్తుందన్నారు. ఓవైపు అభివృద్ధి చేస్తున్నామని చెబుతూనే కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ చేస్తోందని ఆరోపించారు. ఇది ఇలాగే కొనసాగితే బిజెపి ప్రభుత్వం చివరినాటికి దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలు ఉండకుండా పోతాయన్నారు. ప్రజలంతా ఐక్యం కావాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు. 31 రోజులపాటు 33 జిల్లాల్లో రైతు జాత కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రజలను చైతన్య పరచడం జరుగు తుందన్నారు. అంతకుముందు కళాకారుల ఆట,పాట అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్, గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి తొడశం భీమ్ రావు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజం శ్రీనివాస్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కార్తీక్, టీఏజీఎస్ జిల్లా కార్యదర్శి నైతం రాజు, సిఐటియు నాయకులు అంబాల ఓదేలు, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## అగ్రరాజ్య చరిత్రలో క్యాపిటల్‌పై హింసాత్మక ఘటన

**(అగ్రరాజ్య చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో అమెరికా క్యాపిటల్ భవనంపై దాడి జరిగింది. కాబోయే అధ్యక్షుడు జో బైడెన్ గెలుపును ధ్రువీకరించేందుకు కాంగ్రెస్ ఉభయ సభలు సమావేశమవగా.. వేలాది మంది ట్రంప్ మద్దతుదారులు ఈ ప్రక్రియను అడ్డుకునేందుకు ప్రయత్నించారు. ట్రంప్, అమెరికా జెండాలు చేతబూని క్యాపిటల్ భవనానికి చేరుకున్నారు. పరిస్థితిని అర్థం చేసుకునేలోపే బారికేడ్లు దాటుకొని గోడలు ఎక్కుతూ భవనంలోపలికి దూసుకొచ్చారు. ఆందోళనకారులను నిలువరించేందుకు పోలీసులు తుపాకులు, బాష్పవాయువు ప్రయోగించక తప్పలేదు. దాదాపు నాలుగు గంటల పాటు నెలకొన్న హింసాత్మక వాతావరణంతో లోపలున్న ఉభయ సభల సభ్యులు భయభ్రాంతులకు గురయ్యారు. ఆత్మరక్షణ కోసం భూగర్భ సొరంగంలో దాక్కున్నారు.)**

అమెరికా, జనవరి 08, ప్రజాపాలన :యూఎస్ క్యాపిటల్ హిల్.. ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన అగ్రరాజ్య ప్రభుత్వం కొలువుదీరిన ప్రదేశం. అమెరికా సుప్రీంకోర్టు, సెనెట్, ప్రతినిధుల సభకు నిలయం. ఇలాంటి భవనంపై నేడు దాడి జరిగింది. ట్రంప్ మద్దతుదారుల ముట్టడితో అల్లకల్లోలంగా మారింది. రెండు శతాబ్దాలకు పైగా చరిత్ర కలిగిన క్యాపిటల్‌పై ఇలాంటి దాడి జరగడం ఇదే తొలిసారి. అయితే ఈ భవనంలో గతంలోనూ కొన్ని హింసాత్మక ఘటనలు జరిగినా.. నేటి దాడి అంతటి తీవ్రత ఎన్నడూ కన్పించలేదు. ఈ సందర్భంగా క్యాపిటల్‌లో గతంలో జరిగిన ప్రధాన ఘటనలను ఓసారి చూద్దాం..

**తొలిసారి అప్పుడే..**

యూఎస్ క్యాపిటల్ హిల్ నిర్మాణం 1800 సంవత్సరంలో పూర్తయింది. భవనాన్ని ప్రారంభించిన 14ఏళ్లకు తొలిసారిగా క్యాపిటల్‌లో హింసాత్మక ఘటన చోటుచేసుకుంది. అమెరికా–బ్రిటన్ యుద్ధం సమయంలో బ్రిటిష్ బలగాలు క్యాపిటల్‌లోకి చొరబడి దోపిడీకి పాల్పడ్డారు. అనంతరం దక్షిణ, ఉత్తర భాగాలకు నిప్పు పెట్టారు. ఈ ఘటనలో భవనంలో చాలా భాగం కాలిపోయింది. భవంతి పూర్తిగా ధ్వంసమవు తుందను కున్న సమయంలో అదృష్టవశాత్తూ వర్షం రావడంతో ప్రమాదం తప్పింది.

**బాంబులు, కాల్పులతో దద్దరిల్లి..**

మాజీ అధ్యక్షుడు ఆండ్రూ జాక్సన్‌పై హత్యాయత్నం జరిగింది కూడా ఇక్కడే. 1835 జనవరి 30న క్యాపిటల్ భవనంలోని హౌస్ ఛాంబర్‌లో ఓ కార్యక్రమానికి హాజరై ఆండ్రూ బయటకు వస్తుండగా గుర్తుతెలియని వ్యక్తి ఆయనపై కాల్పులు జరిపారు. అయితే ఈ ఘటనలో ఆయన సురక్షితంగా బయటపడ్డారు. 1915లో జర్మనీకి చెందిన ఓ వ్యక్తి సెనెట్ రెసిప్షన్ గదిలో మూడు డైనమైట్ స్టిక్‌లను పెట్టాడు. అయితే అర్ధరాత్రి సమయంలో అవి పేలడంతో పెను ప్రమాదం తప్పింది. అమెరికా స్వాతంత్ర్య దినోత్సవానికి (జులై 4) రెండు రోజుల ముందు ఈ దాడి జరగడం గమనార్హం. మొదటి ప్రపంచ యుద్ధంలో అమెరికా ఫైనాన్షియర్లు బ్రిటన్‌కు సహకారం అందించడాన్ని వ్యతిరేకిస్తూ అతడు కాంగ్రెస్‌పై దాడికి యత్నించాడు. ఈ ఘటనలో నిందితుడిని అరెస్టు చేయడానికి ముందే ఆత్మహత్య చేసుకున్నాడు.

1954లో ప్యూర్టోరికా స్వాతంత్ర్యం కోరుతూ నలుగురు వ్యక్తులు ప్రతినిధుల సభ గ్యాలరీ నుంచి కాల్పులు జరిపారు. కాల్పుల అనంతరం క్యాపిటల్‌లో ప్యూర్టోరికా జెండాను కూడా ఎగరవేశారు. ఈ ఘటనలో ఐదుగురు కాంగ్రెస్ సభ్యులు గాయపడ్డారు.

1971, 1983లోనూ క్యాపిటల్ భవనం లక్ష్యంగా పేలుళ్లు జరిగాయి. ఈ ఘటనల్లో ఎలాంటి ప్రాణ నష్టం జరగనప్పటికీ.. వేల డాలర్ల ఆస్తి నష్టం సంభవించింది.

1998లో మానసిక స్థితి సరిగా లేని ఓ వ్యక్తి చెక్‌పాయింట్ వద్ద కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో ఇద్దరు పోలీసులు ప్రాణాలు కోల్పోయారు. 2013లో ఓ మహిళ క్యాపిటల్‌లోకి వాహనంతో దూసుకురాగా.. పోలీసులు ఆమెను కాల్చి చంపారు.

**9/11లో తప్పిన ముప్పు**

2001 సెప్టెంబరు 9న అమెరికాలో భీకర ఉగ్రదాడి జరిగిన విషయం తెలిసిందే. అమెరికా విమానాశ్రయాల నుంచి బయలుదేరినవిమానాలను హైజాక్ చేసిన అల్‌ఖైదా ఉగ్రవాదులు న్యూయార్క్‌లోని ట్విన్ టవర్లు, పెంటగాన్‌ను కూల్చేశారు. క్యాపిటల్‌పై కూడా దాడి చేసేందుకు యత్నించగా.. అది విఫలమైంది. క్యాపిటల్ భవనాన్ని కూల్చేందుకు బయల్దేరిన విమానంలో ప్రయాణికులు, క్యాబిన్ సిబ్బంది హైజాకర్లను అడ్డుకున్నారు. ఈ ఘర్షణలతోఆ విమానం పెన్సిల్వేనియా సమీపంలో కూలిపోయింది. దీంతో క్యాపిటల్‌కు ప్రమాదం తప్పింది.

## కొవిడ్ నియంత్రణలో భాగంగా జిల్లాలో డ్రై రన్

### జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జనవరి 8, ప్రజాపాలన : కొవిడ్ టీకా ముందస్తు సన్నాహకాలలో భాగంగా జిల్లాలో డ్రైరన్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అనుపత్రిలో డ్రై రన్ కార్యక్రమాన్ని వ్యాక్సిన్ వేయడం ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్త డ్రై రన్ కార్యక్రమంలో జిల్లాలో 26 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమంలో వైద్యాధికారులు, సిబ్బంది కొవిడ్ నిబంధనలు పాటిస్తూ, ఆసుపత్రి ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలని, వ్యాక్సిన్ పంపిణీ సమయములో మాస్క్ ధరింపు, సామాజిక దూరం పాటించడాన్ని యదావిధిగా నిర్వహించాలని తెలిపారు. వ్యాక్సిన్ వేసుకున్న వారిని 30 ని?లు అక్కడే ఉంచి వారి పరిస్థితి పర్యవేక్షించాలని, ఇంటికి వెళ్ళిన తరువాత కూడా ఏమైనా



ఇబ్బందిగా ఉంటే వెంటనే దగ్గరలో ఉన్న ఎ.ఎన్.ఎం ఆశా వర్కర్‌ను సంప్రదించాలని, వ్యాక్సిన్ రియాక్షన్ వచ్చినట్లయితే తీసుకోవలసిన చర్యలపై వైద్యాధికారులు, సిబ్బందికి తప్పనిసరిగా అవగాహన ఉండాలని తెలిపారు. వ్యాక్సిన్ పొందినవారు, అర్హత కలిగి వ్యాక్సిన్ పొందవలసిన వారి వివరాలు సంబంధిత సాఫ్ట్వేర్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని తెలిపారు. చిన్న పిల్లలు, వృద్ధులు, అనారోగ్యం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వాలని, సాఫ్ట్ వేర్ నిర్వహణలో సాంకేతిక సమస్యలు ఉన్నట్లయితే వెంటనే పైఅధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాఎం నీరజ, ఉప వైద్యాధికారి డాఎం ఫయాజ్, అనుపత్రి పర్యవేక్షకులు అరవింద్, వైద్యాధికారులు, ఆసుపత్రి సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## 9న కలెక్టర్లతో కేసీఆర్ సమావేశం

**(మొదటి పేజీ తరువాయి)**

అవసరమైన కార్యాచరణను ఈ సమావేశంలో నిర్ణయిస్తారు. రాష్ట్రంలో కరోనా వ్యాప్తి, వ్యాప్తి నివారణకు తీసుకుంటున్న చర్యలపై సమావేశంలో చర్చిస్తారు. కరోనా వ్యాక్సిన్ ప్రజలకు అందించే కార్యాచరణపై చర్చిస్తారు. వ్యాక్సిన్ అన్ని ప్రాంతాలకు సరఫరా చేయడం, ప్రధాన్యతా క్రమంలో వ్యాక్సిన్ ను పౌరులకు వేయడానికి సంబంధించిన కార్యాచరణను రూపొందిస్తారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాల అమలును సమీక్షిస్తారు. గ్రామాలకు, పట్టణాలకు నిధులు సకాలంలో అందుతున్నాయా? వాటి వినియోగం ఎలా ఉంది? తదితర అంశాలపై చర్చిస్తారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాల్లో భాగంగా చేపట్టిన పనుల పురోగతిని సమీక్షిస్తారు. రాష్ట్రంలో పచ్చదనం పెంచేందుకు చేపట్టిన తెలంగాణకు హరితహారం కార్యక్రమం అమలును సమావేశంలో సమీక్షిస్తారు. గ్రామాల్లో, పట్టణాల్లో పచ్చదనం పెంచడానికి తీసుకుంటున్న చర్యలు, భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చిస్తారు. రాష్ట్రంలో విద్యా సంస్థల్లో తరగతులను ఎప్పటి నుండి తిరిగి ప్రారంభించాలనే అంశంపై ఈ సమావేశంలో చర్చిస్తారు. ఏ తరగతి నుండి క్లాసులు నిర్వహించాలి? ఏ విధంగా నిర్వహించాలి? ఇతర రాష్ట్రాల్లో అనుసరిస్తున్న విధానం ఏమిటి? తదితర అంశాలపై కూలంకషంగా చర్చించి నిర్ణయం తీసుకుంటారు. ఈ సమావేశానికి కలెక్టర్లు, అధికారులు సమగ్ర సమాచారంతో రావాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

## నవోదయ వెల్ఫేర్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే...

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 126 జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని సంజయ్ పురి కాలనీ నవోదయ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన 2021 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఈరోజు ఎమ్మెల్యే కేపి వివేకానంద్ గారు ముఖ్య అతిథిగా పాల్గొని స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్



గారితో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మల్లేష్ గౌడ్, టీఆర్ఎస్ నాయకులు వేణు గోపాల్ యాదవ్, సాయి కుమార్ పంతుల, రుద్ర అశోక్, బాబు గౌడ్, హజ్రత్ అలీ, జైహింద్, శశిధర్, బస్తీ వాసులు ప్రవీణ్ గుప్త, వెంకటేశ్వర్లు, దామోదర్, అప్పల్ శ్రీను, బాలు, ఉపేందర్ రెడ్డి, శ్రీను, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

### ఈడబ్ల్యుఎస్

## 10 %రిజర్వేషన్ ను తెలంగాణ అమలు చేయాలి

### బ్రాహ్మణ సత్యాగ్రహ దీక్షను జయప్రదం చేయండి

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 08 ,(ప్రజాపాలన):అగ్రవర్ణాల పేదల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ డబ్ల్యు ఎస్ 10 శాతం రిజర్వేషన్ ను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలని బ్రాహ్మణ సంఘం నాయకులు



డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణ మినీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం ప్రతినిధులు అమ్మఅనుఫ్ కుమార్, వైర గాడే మనోజ్ లు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అగ్రవర్ణాల పేదలు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని, పేరుకు మాత్రమే అగ్రవర్ణాలని విద్య, ఉద్యోగ, ఇతర విభాగాలలో ముందుకు తీసుకురావాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం 10% రిజర్వేషన్ ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు రాష్ట్రంలో 10 శాతం రిజర్వేషన్ అమలు కాకపోతే అన్నివిధాలుగా నష్టపోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అగ్రవర్ణాల పేదల ఎదుగుదలకు 10 శాతం రిజర్వేషన్ ను అమలు చేసేల చర్యలు చేపట్టాలని కోరారు. ఇందులో భాగంగానే ఈనెల 12వ తేదీన హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద సంఘాలకు అతీతంగా బ్రాహ్మణులతో బ్రాహ్మణ సత్యాగ్రహ దీక్ష నిర్వహించనున్నట్టు తెలిపారు. దీక్షకు సంఘీభావంగా బ్రాహ్మణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో వారణాసి లక్ష్మణ్ రావు, మసాదే బలవంత్ రావు, వైరాగాడే ప్రతాప్, పరండే గోవర్ధన్, పంచదార కిషన్ రావు, మంతెన రవీందర్ లు, ఉన్నారు.

## బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం

### ఎంపీపీ అరిగెల మల్లికార్జున్

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (ప్రజాపాలన): మండలంలోని రహపెల్లి గ్రామానికి చెందిన శంకర్ ఇల్లు గురువారం ప్రమాదవశాత్తు పూర్తిగా కాలిపోవడంతో శుక్రవారం ఎంపీపీ అరిగెల మల్లికార్జున్ బాధితుని కుటుంబాన్ని పరామర్శించారు. ఈ



సందర్భంగా స్థానిక సర్పంచ్ పెద్ద పెల్లి శ్రీనివాస్ వైస్ ఎంపీపీ సుంకరి మంగ, సహకారంతో వారికి 50 కిలోల బియ్యం, రూ1000 నగదు, నిత్యవసర సరుకులను అందజేశారు. ఎంపీపీ మాట్లాడుతూ అధికారులతో మాట్లాడి ప్రభుత్వం నుండి వచ్చే సహాయాన్ని త్వరలోనే అందజేస్తామని అన్నారు. వీరి వెంట సర్పంచ్ లు బూసి భీమేష్, బాపు రావు, నాయకులు పిడుగు తిరుపతి, పెంటు తదితరులు ఉన్నారు.

## చనిపోయిన రైతులకు నివాళులర్పిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వాహణ



మధిర,జనవరి 08, ప్రజాపాలన : మధిర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తూమాటి నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నాడు మధిర పట్టణంలో ఢిల్లీలో జరుగుతున్న రైతు దీక్షలకు మద్దతుగా చనిపోయిన రైతులకు నివాళులు అర్పిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, మండల ఎస్సీసెల్ అధ్యక్షులు దారా బాలరాజు,మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవి, దుంప వెంకటేశ్వర రెడ్డి, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు బిట్రా ఉద్దండయ్య,చక్రి తదితరులు పాల్గొన్నారు.

## కోవిడ్ వాక్సిన్ డ్రై రన్'లో పాల్గొన్న ఎమ్మెల్యే

### ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచన...

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ యూపిహెచ్ సి వద్ద నిర్వహించిన కోవిడ్ వాక్సిన్ డ్రై రన్ కార్యక్రమంలో ఈరోజు



ఎమ్మెల్యే కేపి వివేకానంద్ పాల్గొన్నారు. కరోనా వైరస్ టీకా పంపిణీ ప్రక్రియను ప్రారంభించే ముందు దాని పంపిణీలో ఎలాంటి సవాళ్లు ఎదురవుతాయి, ఆ ప్రణాళిక పక్కాగా అమలు చేయడంలో ఏవైనా సమస్యలు ఎదురవుతున్నాయా, వ్యాక్సిన్ రవాణా, నిల్వ ఇతరత్రా అన్ని అంశాలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ఈ డ్రై రన్ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. కాగా డ్రై రన్ లో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని తొమ్మిది సెషన్ సైట్ లలో వాక్సినేషన్ అందుబాటులోకి తీసుకువచ్చేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఒక్కో సెషన్ సైట్ లో వాక్సినేషన్ ఉంటుంది. టీకా వేసుకునే వారిని కేంద్రంలోకి వచ్చేలా చేయడం, కరోనా నిబంధనలను పాటించేలా క్యూ లైన్ లో నిలబెట్టడం, వారి సమాచారాన్ని కోవిన్ ఆప్ లో నమోదు చేయడం వంటి వాటిని ఈ డ్రై రన్ లో చేపడతారు. మొదటి దశలో ప్రైవేట్ మరియు ప్రభుత్వ రంగంలోని ఫ్రంట్ లైన్ వర్కర్స్ కు ఈ వ్యాక్సిన్ ను అందించనున్నట్లు అధికారులు ఎమ్మెల్యే గారికి తెలిపారు. తర్వాత దశలో ప్రతి ఒక్కరికి వాక్సిన్ అందించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ వ్యాక్సిన్ ను ప్రజలకు అందించే విధంగా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రావుల శేషగిరి , కొలుకుల జగన్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ఆనంద్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నవనీత, డాక్టర్ హుస్సేన్ మరియు టీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కోవిడ్ 19 ముందస్తు అవగాహన

## 24వ వార్డు కౌన్సిలర్ తొడిగల శ్రీదేవి సదానంద్ రెడ్డి




వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 08 ( ప్రజాపాలన ): కోవిడ్19 వ్యాక్సిన్ ను ముందస్తు చర్యగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు డ్రైరన్ నిర్వహించామని 24వ వార్డు కౌన్సిలర్ తొడిగల సదానంద్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని సాయి డెంటల్ కళాశాలలో కోవిడ్ 19 వ్యాక్సిన్ డ్రైరన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మా శారదా హాస్పిటల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెూలిస్టిక్ హెల్త్ కేర్, శ్రీ సాయి డెంటల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో కోవిడ్ డ్రైరన్ వ్యాక్సిన్ ట్రయల్స్ నిర్వహించబడినదని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు డాక్టర్ ఆమెకు ఆనంద్ పాల్గొని ప్రారంభించారు. మా శారదా హాస్పిటల్ సిబ్బంది సాయి డెంటల్ కాలేజ్ సిబ్బంది సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ముత్యం రెడ్డి, ఏఎంసీ చైర్మన్ విజయ్ కుమార్, శ్రీ సాయి డెంటల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ రమణ్ సింగ్, వారి సిబ్బంది, మా శారదా హాస్పిటల్ వైద్య నిపుణులు డాక్టర్ అనూష, డాక్టర్ రాజశేఖర్, సిహెచ్ అంబా ప్రసాద్, డాక్టర్ సి అనూష, జి మమత, డాక్టర్ అఫ్రోజ్, ఉదయ్ కిరణ్, డాక్టర్ అరవింద్, బి మణిదీప్, ఎస్ ఎం శాలిని, సరోజ, ఎన్ కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



## కోవిడ్-19 వ్యాక్సిన్ డ్రై..రన్ వైద్యసేవలను పరిశీలించిన జేసీ రాజేశం

సారంగాపూర్, జనవరి 08 (ప్రజాపాలన): సారంగాపూర్ మండలం కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కరోన కోవిడ్-19 నిర్మూలన వ్యాక్సిన్ డ్రై.. రన్ వ్యాక్సిన్ వైద్య సేవలను జగిత్యాల జాయింట్ కలెక్టర్ రాజేశం పరిశీలించారు. వ్యాక్సిన్ అందుబాటులోకి రావడంతో నిబంధనలు పాటిస్తూ జాగ్రత్తగా వ్యాక్సిన్ ఇవ్వాలని వైద్యాధికారులకు ఏఎన్ఎం నర్సులకు వైద్య సిబ్బందికి జేసీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జె. పుల్లయ్య మండల వైద్యాధికారికి మైత్రి రాణి సిబ్బంది పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన రూరల్ ఎస్ఐ చిరంజీవి




జగిత్యాల, జనవరి 07 (ప్రజాపాలన): జగిత్యాల రూరల్ మండల్ పోలీసు స్టేషన్ ఎస్ఐ గా మంద చిరంజీవి గురువారం రోజున పదవీ బాధ్యతలు స్వీకరించారు. బుగ్గారం మండలం నుండి జగిత్యాలకు ట్రాన్స్ పర్ అయిన సంగతి తెలిసిందే. ఎస్ఐ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు.

## పల్లె నిద్ర కార్యక్రమంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి





బాలాపూర్: ప్రజాపాలన : మీర్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 32 వ డివిజన్, పల్లె నిద్ర ప్రోగ్రాంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి హాజరై కట్ట మైసమ్మ టెంపుల్ లో అమ్మవారికి పూజలు చేసి అందరికీ ఆంగ్ల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్పొరేటర్ల మున్సిపల్ అధికారుల సమక్షంలో ప్రజాపాలన, స్నేహ టీవీ క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..... కెసిఆర్ నుంచి వచ్చే సంక్షేమ పథకాలు సరైన సమయంలో అందుతున్నాయా... లేదా.. అని ఇల్లు ఇల్లు తిరిగి ప్రతి ఒక్కరి అడిగి తెలుసుకుంటున్నారు. పింఛన్లు , రేషన్ బియ్యము, గతంలో కురిసిన భారీ వర్షాల వల్ల నష్టపోయిన ప్రజలకు ధైర్యంతో ఉండాలని అన్నారు. కాలనీలో ప్రతి సమస్యను తీర్చడానికి మున్సిపల్ అధికారులకు ఆదేశాలు సూచించారు. సంక్షేమ పథకాలు అందని వారు ప్రతి ఒక్కరు ప్రజా ప్రతినిధులకు వారికి తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, టిఆర్ఎస్ కార్పొరేషన్ అధ్యక్షులు సిద్దల లావణ్య బీరప్ప, కార్పొరేషన్ కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, కాలనీవాసులు టిఆర్ఎస్ అభిమానులు, టిఆర్ఎస్ నాయకులు, సీనియర్ అర్కాల భూపాల్ రెడ్డి, చప్పిడి సంతోష్ రెడ్డి, నాగేందర్ గౌడ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## మత్స్యగిరి ఆలయంలో స్వాతి కళ్యాణం





వలిగొండ ప్రజాపాలన మండలంలోని వెంకటాపురం గ్రామ పరిధిలో గల శ్రీ మత్స్యగిరి గుట్టపై స్వాతి నక్షత్రం సందర్భంగా శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కళ్యాణం సందర్భంగా యాదగిరిగుట్ట ఆలయ కమిటీ చైర్మన్ నరసింహామూర్తి కార్యనిర్వహణాధికారి గీతారెడ్డిలు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి గుత్తా మనోహర్రెడ్డి, ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులు రమ్య, అజయ్ కుమార్ లను ఆశీర్వదించిన మంత్రి కొప్పుల ఈశ్వర్



వెల్గటూర్, జనవరి 08 (ప్రజాపాలన) : ముక్తేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ అధ్యక్షులు శ్రీ రాములు మల్లేశం కూతురు వివాహానికి విచ్చేసి తెలంగాణ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎం.పీ.పీ తె.రా.స రాష్ట్ర నాయకులు పొనుగోటి శ్రీనివాసరావు కలిసి ఆశీర్వదించారు. వెల్గటూర్ మండలం ముత్తూనూర్ గ్రామానికి చెందిన శ్రీ రాముల పద్మ మల్లేశం ఏకైక కుమార్తె రమ్య అజయ్ కుమార్. నూతన దంపతులను శుక్రవారం ఆశీర్వదించారు. అనంతరం గ్రామస్తులతో, సర్పంచ్ తో ముత్తూనూర్ గ్రామానికి సంబంధించిన అభివృద్ధి పనులను సమస్యలను సర్పంచ్ అనుమల తిరుపతిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ ముత్తూనూర్ దేవాలయాల అధ్యక్షులు గంగ్ర కిషన్ రావు,మార్కెట్ కమిటీ అధ్యక్షులు ఎలెటి కృష్ణారెడ్డి, ఎండపల్లి సహకార సంఘం అధ్యక్షులు గూడ రామ్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు ఎం.డి రియాజ్, సర్పంచులు మారం జలంధర్ రెడ్డి,తె.రా.స ప్రధాన కార్యదర్శి సింహాచలం జగన్, తె.రా.స యువత అధ్యక్షులు బిడారి తిరుపతి, మండల నాయకులు కూనమల్ల లింగయ్య, పెద్దూరి భరత్ కుమార్, జూపాక కుమార్, ఎం.పీ.టీ.సీ.ల ఫోరం అధ్యక్షులు పొడేటి సతీష్,ముత్తూనూర్ తె.రా.స గ్రామ శాఖ అధ్యక్షులు అనుమల రాయమల్లు, సత్యం, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు. శ్రీరాముల పద్మ- మల్లేష్, సర్పంచ్ అనుమల తిరుపతి మంత్రి ఈశ్వర్ కు పొనుగోటి శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన గిరిజన వసతిగృహ విద్యార్థులు:జిల్లా కలెక్టర్ పౌసుమి బసు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 08 ( ప్రజాపాలన ): ప్రభుత్వ గిరిజన బాలుర కళాశాల వసతి గృహం పరిగి విద్యార్థులు తెలంగాణ రాష్ట్రం నిర్వహించిన పీజీ ప్రవేశ పరీక్షలు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ పౌసుమి బసు ఘనంగా సన్మానించారు. పీజీ ప్రవేశ పరీక్ష లో ప్రథమ ర్యాంకు సాధించిన నేనావత్ అనిల్ ఎంఏ హిస్టరీలో, నేనావత్ గణేష్ 8వ ర్యాంక్ ఎంఏ పొలిటికల్ సైన్స్ లో, కన్నడ నడత్వ భాస్కర్ 62వ ర్యాంకు ఎంఏ ఎకనామిక్స్ లో, కె రాము 30 వ ర్యాంక్ ఎంఏ ఇంటిగ్రేటెడ్ కోర్సులో సాధించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చూపిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యలో రాణించి మంచి ఉపాధి ఉద్యోగ అవకాశాలు పొంది అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిటిడిఓ కోటాజీ తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ మండల టిపియుఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

### మండల టిపియుఎస్ అధ్యక్ష, కార్యదర్శులు సంగమేశ్వర్, బాలకిషన్




వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 08 ( ప్రజాపాలన ): వికారాబాద్ మండల టిపియుఎస్ 2021 నూతన క్యాలెండరును ఆవిష్కరించామని అధ్యక్ష, కార్యదర్శులు సంగమేశ్వర్, బాలకిషన్ లు సంయుక్తంగా తెలిపారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టిపియుఎస్) వికారాబాద్ మండల శాఖ తరపున వికారాబాద్ మండల వనరుల కేంద్రం యందు ఎంఈవో బాబు సింగ్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా బిజెపి అధ్యక్షుడు తొడిగల సదానంద్ రెడ్డి, జిహెచ్ఎం అనంత్ రెడ్డి, యాదయ్య, మధుసూదన్ రెడ్డి, గాలి శ్రీహరి చేతుల మీదుగా క్యాలెండర్లను ఆవిష్కరించబడినదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిపియుఎస్ సంఘం సభ్యులు ప్రసాద్, సంతోష్, శ్రీనివాస్ రెడ్డి, ఉదయ్ కుమార్, సంగమేశ్వర్, రాఘవేందర్, రాంచందర్, వెంకటయ్య, సి ఆర్ పి లు రవి, దశరథ్, వెంకటయ్య, కొత్తడి అంజిరెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం వెంటనే 63% ఫిట్మెంట్ తో త్వరగా పిఆర్సి ప్రకటించాలని సూచించారు. అన్ని శాఖల వారీగా పదోన్నతులు కల్పించాలని పేర్కొన్నారు. సిపిఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఒపిఎన్ తీసుకోవాలని సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్జిటిలకు ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు.

## గుండాలలో కోవిడ్ టీకా డ్రైరన్:పర్యవేక్షించిన ఎంపీపీ, తహసీల్దార్.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, గుండాల, జనవరి 08, ప్రజాపాలన :మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం మండల వైద్యాధికారి డాక్టర్ రవిచంద్ ఆధ్వర్యంలో కోవిడ్ టీకా డ్రై రన్ కార్యక్రమం పారా మెడికల్ సిబ్బంది చే నిర్వహించారు.కోవిడ్ వ్యాక్సిన్ డ్రైరన్ ను ఎంపీపీ ముక్తి సత్యం, తహసీల్దార్ ఉషాశారద, ఎంపీడీఓ వెంకట్రావు, ఎంపీఓ వలీ, గుండాల ఉప సర్పంచ్ మానాల ఉపేందర్ పాల్గొని కోవిడ్ టీకా డ్రైరన్ ప్రాక్టీకల్ నిర్వహణ కార్యక్రమాన్ని పరిశీలించారు. గదుల ఏర్పాటు క్యాంపు నిర్వహణ, వాక్సినేషన్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎల్ ఎమ్ కొప్పుల చారిటీ ట్రస్ట్ సేవలు అభినందనీయం

గొల్లపల్లి, జనవరి 08 (ప్రజాపాలన):జగిత్యాల జిల్లా సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ధర్మపురి నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండి మహాత్ములు సావిత్రి పూలే రమ అంబేద్కర్ల స్ఫూర్తితో అన్నా అంటే నేనున్నానంటూ పిలిస్తే పలికే మనప్రియతమ నేత కొప్పుల స్నేహిలత ఈశ్వర్ దంపతులు వారి అద్వర్యంలో ఎల్ ఎమ్ చారిటీ ట్రస్ట్ సేవలు పేదింటి ఆడబిడ్డలకు గల్ఫ్ బాధితుల కు పేదలకు ఆసరాగా విద్యార్థుల చదువుల చేయుత ఇలా అనేక సేవలలో తమఔదార్యంచాటుతున్నారు. వారి సేవలను మరింతగా అందిస్తూ మీరు మీకుటుంబం కీర్తిప్రతిష్ఠలు వెల్లి విరుస్తాయని పుణ్య దంపతులకు నియోజకవర్గం ప్రజలు అభినందనీయమని లబ్దిదారులు అనందం వ్యక్తం చేస్తున్నారు.



## పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు

### జెడ్పి చైర్ పర్సన్ కోవా లక్ష్మి

### మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే ఆత్రం సక్కు



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి07(ప్రజాపాలన): పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ హరితహారం లో పాల్గొనాలని, పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని జెడ్పి చైర్ పర్సన్ కోవ లక్ష్మి పేర్కొన్నారు. హరితహారం కార్యక్రమం లో భాగంగా శుక్రవారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన డివైడర్ మధ్యలో ఎమ్మెల్యే ఆత్రం సక్కు తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజు రోజుకు పెరుగుతున్న కాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు వారి వారి ఇంటి ఆవరణలో తప్పకుండా మొక్కలు నాటు కోవాలని సూచించారు. భవిష్యత్తు తరాల వారికి స్వచ్ఛమైన కాలుష్యాన్ని అందించాల్సిన బాధ్యత ప్రస్తుత తరం పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఓ రమేష్, పంచాయతీ కార్యదర్శి రాజబాబు, నాయకులు మాజీ ఎంపీ చిలువేరు వెంకన్న, మండల ప్రధాన కార్యదర్శి సాలం, తదితరులు పాల్గొన్నారు.

## అఖిలప్రియ కస్టడీ, బెయిల్ పిటిషన్లపై తీర్పు సోమవారానికి వాయిదా

హైదరాబాద్: మాజీమంత్రి అఖిలప్రియ కస్టడీ, బెయిల్ పిటిషన్లపై తీర్పును కోర్టు సోమవారానికి వాయిదా వేసింది. అఖిలప్రియ ఆరోగ్య పరిస్థితిపై నివేదిక ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. అఖిలప్రియకు బెయిల్ ఇవ్వొద్దని పోలీసులు కోర్టులో కౌంటరు దాఖలు చేశారు. అఖిలప్రియపై తప్పుడు కేసులు పెట్టే ఉద్దేశం ఏ మాత్రం లేదని పోలీసులు చెబుతున్నారు. సాక్ష్యాల సేకరణకు దర్యాప్తు బృందాలు ప్రయత్నిస్తున్నాయని, ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలు నమోదు చేయాల్సి ఉందని కోర్టుకు పోలీసులు తెలిపారు. అఖిలప్రియ బెయిల్పై వస్తే సాక్షులను బెదిరించే అవకాశం ఉందని కోర్టుకు సమర్పించిన కౌంటర్లో పేర్కొన్నారు. అఖిలప్రియ చర్యల వల్ల స్థానిక ప్రజలు అభద్రతాభావంలో ఉన్నారని తెలిపారు. అఖిలప్రియకు ఆర్థికంగా, రాజకీయంగా ప్రభావితం చేయగలిగే పలుకుబడి ఉందని పోలీసులు చెప్పారు.



ప్రజాపాలన
సంపాదకీయం
శనివారం 09, జనవరి 2020

# 'కరోనా' మాటున స్వేచ్ఛాహరణం

అది ఏప్రిల్ 10, 2020.. కరోనా లాక్‌డౌన్ ఉధృతంగా అమలవుతున్న రోజులు. మూడు నెలల గర్భిణి సఫూరా జర్గార్‌ను పోలీసులు అరెస్టు చేశారు. "ఆమె హిందువులను చంపే టెర్రరిస్టు.. ఆమెతో ఎవరూ మాట్లాడొద్దు.." అని జైలు అధికారులు ఇతర ఖైదీలను ఆదేశించారు. కానీ, ఆమె చేసిన నేరం.. ప్రభుత్వం రూపొందించిన పౌరసత్వ చట్టాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళనలో పాల్గొనడం. గర్భిణులకు వైరస్ త్వరగా సోకుతుందని సాకుతో ఆమెను అరెస్టు చేసి టెర్రరిస్టు ముద్ర వేశారు. ఇదంతా రెండు నెలల తర్వాత విడుదలైన సఫూరా జర్గార్ ఆవేదనతో చెప్పుకున్న నిజాలు. ఈ ఆందోళన కార్యక్రమాలు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయమయ్యాయి. ఆమె లాగా అరెస్టయిన అనేకమంది జైల్లోనే ఉండిపోయారు. అయితే ఇది కేవలం ఇండియా లోనే కాదు. ఆసియా లోని చాలా దేశాలలో ప్రభుత్వాలు తాము తయారు చేసిన ప్రజా వ్యతిరేక చట్టాలను కఠినంగా అమలు చేయడానికి కరోనా వైరస్‌ను వాడుకున్నాయి. కరోనా లేకుంటే ఈ ఉద్యమాలు తీవ్రరూపం దాల్చేవి. ఆ చట్టాలను వెనక్కి తీసుకోవాల్సి వచ్చేది. కానీ నేతలు ఈ చట్టాలను వెనక్కి తీసుకోకపోగా, ప్రజల దృష్టిని మరల్చి తమ పబ్బం గడుపుకునేందుకు ప్రయత్నించారు. భారత్‌లో సఫూరాతో పాటు పార్కిన్సన్ వ్యాధితో బాధపడుతున్న 83 ఏళ్ల ఓ మత ప్రచారకుడిని కూడా అరెస్టు చేశారు. దేశద్రోహానికి పాల్పడ్డారంటూ బెయిల్‌కు వీలు లేని అభియోగాలు మోపి జైల్లో పెట్టారు. ఈ అరెస్టులు, అణచివేతలు వివిధ సంఘాలకు ఒక సందేశాన్నిచ్చాయని ఐక్యరాజ్యసమితి కి చెందిన ఐదు సంస్థలు పేర్కొన్నాయి. రాజకీయ ఖైదీలను విడుదల చేయాల్సిందిగా ఆయా సంస్థలు ప్రభుత్వాలకు సూచించాయి. అయినా అరెస్టులు కొనసాగాయి. అరెస్టయినవారు దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారని ప్రకటించిన పలు ప్రభుత్వాలు, వారిని వెంటాడి వేధిస్తున్నారన్న వాదనలను ఖండిస్తూ వచ్చాయి. ఫిలిప్పీన్స్‌లో గుండె సంబంధ వ్యాధులతోపాటు ఆస్తమాతో బాధపడుతున్న తెరెసిటా నౌల్‌ను ప్రభుత్వం అరెస్టు చేసింది. ఆమెపై కిడ్నాప్ అభియోగాలు మోపింది. ఇలాంటి నేరాలకు పాల్పడ్డారని అభియోగాలున్న 400 మందితో కలిపి ఆమెను మీడియా ముందు పరేడ్ చేయించారు పోలీసులు. వీరిలో జర్నలిస్టులు, పౌరహక్కుల నేతలే ఎక్కువ. ఇక జారా అల్వారెజ్, రాండాల్ ఎచెయిన్స్ లాంటి కార్యకర్తలపై దాడులు చేసి చంపేశారు. "ప్రజల ఉద్యమాలకు వైరస్ శత్రువులా మారింది. మహమ్మారితో పోరాడుతున్నామన్న పేరుతో ప్రభుత్వాలు తమ నిరంకుశ చట్టాలను అమలు చేశాయి.." అంటారు గ్లోబల్ అలయన్స్ ఆఫ్ సివిల్ సొసైటీ ఆర్గనైజేషన్స్‌కు చెందిన జోసెఫ్ బెనెడిక్ట్. ఆసియా పసిఫిక్ ప్రాంతంలో అనేక ప్రభుత్వాలు తమపై ఉన్న వ్యతిరేకతను తీవ్రంగా అణచివేశాయని, ఆఖరికి కరోనాను ఎదుర్కోవడంలో తమ వైఫల్యాలను కూడా బైటికి రాకుండా జాగ్రత్త పడ్డాయని 'సివికస్' తాజాగా విడుదల చేసిన 'ఎటాక్ ఆన్ పీపుల్ పవర్' నివేదికలో పేర్కొంది. పెరిగిన నిఘాతో కఠినమైన నిబంధనల మాటున ప్రభుత్వాలు తమపై వ్యతిరేకత రాకుండా జాగ్రత్త పడ్డాయని, దీంతో చాలా చోట్ల ఈ వ్యతిరేకతలు అణచివేతకు గురయ్యాయని ఈ నివేదిక తెలిపింది. కనీసం 26 దేశాలలో కఠినమైన నిబంధనలను అమలు చేశారని, మరో 16 దేశాలో మానవ హక్కుల కార్యకర్తలపై విచారణలు, అరెస్టులు, శిక్షల అమలు జరిగాయి. ఫిలిప్పీన్స్‌లో ప్రముఖ మీడియా సంస్థ ఎబిఎస్-సిబిఎన్ ను బలవంతంగా మూతపడేలా చేయడంతో కరోనా మహమ్మారి వార్తలు కూడా బయటకు రాలేదు. కానీ ఆ దేశ అధ్యక్షుడు రోడ్రిగో మాత్రం తన పాపులారిటీని పెంచుకున్నారు. కరోనా విషయంలో తప్పుడు సమాచారం ప్రచారం చేస్తున్నారన్న నెపంతో బంగ్లాదేశ్ ప్రభుత్వం అనేక వెబ్‌సైట్లను మూసేయించింది. హక్కుల సంఘాలను అణచి వేయడానికి కరోనా మహమ్మారిని సర్కార్లు చాకచక్యంగా ఉపయోగించుకున్నాయని నేపాల్‌కు చెందిన హక్కుల కార్యకర్త బిద్య శ్రేష్ఠ చెప్పారు. నీవర్ తెగకు చెందిన ఓ సంప్రదాయ నివాస ప్రాంతాన్ని తొలగించి రోడ్డు వేయడం ద్వారా సుప్రీంకోర్టు ఆదేశాలను కూడా నేపాల్ ప్రభుత్వం పక్కనపెట్టింది. థారులాండ్, శ్రీలంక, వియత్నాం దేశాలలో అనేకమందిని లక్ష్యంగా చేసుకుని అరెస్టులకు పాల్పడ్డారు. వీరందరిపైనా కరోనాపై తప్పుడు సమాచారం ప్రచారం చేస్తున్నారన్న అభియోగాలు మోపారు. వాక్ స్వాతంత్ర్యాన్ని హరించి వేడయానికి మయన్మార్ ప్రభుత్వం టెర్రరిజం అనే మాటను విస్తతంగా వాడుకుందని ఆరోపణలు వెల్లువెత్తాయి. హాంకాంగ్‌లో జాతీయ భద్రతా చట్టానికి వ్యతిరేకంగా సాగిన ఉద్యమం కరోనా కారణంగా నిలిచిపోయింది. ప్రజాస్వామ్య ఉద్యమంలో ఈ ఆందోళన కీలకంగా మారింది. ఇంకా పురుడు పోసుకోవాల్సిన అనేక ఉద్యమాలు కరోనా కారణంగా పుట్టకుండానే గిట్టాయి.

# మతాలు కాదు, మనిషే ప్రమాదంలో ఉన్నాడు

సంప్రదాయవాదులు, దైవ విశ్వాసం గలవారు అన్ని మతాల బోధకులు, ప్రవచనకారులు వగైరాలంతా అసలు నీతి నిజాయితీ అనే మాటలు ఉచ్చరించగూడదు. ఎందుకంటే వారు నిరూపణలేని దైవం మీద విశ్వాసం ఉంచుకోవడంతో పాటు జనాన్ని కూడా కుట్ర పూరితంగా మోసం చేస్తున్నారు. వాస్తవాలు, నిజాలు మాట్లాడని వారు తమకు నీతి నిజాయితీ ఉందని, ఇతరుల్లో అవి ఉండాలని బోధించడం హాస్యాస్పదం. అబద్ధాలు ప్రచారం చేసేవాడు ఇతరులకు నిజం మాట్లాడమని చెప్పినట్టుగా ఉంది. చిత్తుగా తాగిన తాగుబోతు తడబాటు లేకుండా అడుగులేయాలని హితబోధ చేసినట్లు ఉంటుంది. ఆత్మ ద్రోహం చేసుకుని బతుకుతూ, ఇతరులకు ద్రోహం చేస్తూ, నైతికత గురించి నీతి నిజాయితీల గురించి ఉపన్యాసాలిస్తే వాటికి అసలు విలువ ఉంటుందా? ఒకసారి ఆలోచించండి!




నిజానికి ఇస్లాం మతం ప్రమాదంలో లేదు. క్రైస్తవం ప్రమాదంలో లేదు. హిందూ మతం కూడా ప్రమాదం లేదు. మత పిచ్చిలో పడ్డ మనిషే ప్రమాదంలో ఉన్నాడు. చనిపోయిన వాడికి తను చనిపోయినట్లు తెలియదు. దగ్గరి వాళ్ళంతా విలవిలలాడతారు. మూర?త్వంలో ఉన్నవాడికి కూడా తను మూర?త్వంలో ఉన్నాడని తెలియదు. ఇతరులు జాలిగా బాధపడతారు. మూర?త్వం మరణం కంటే తక్కువది కాదు. అందుకే విశ్వవిఖ్యాత రచయిత మార్క్ ట్వెయిన్ ఇలా అన్నారు. "వాళ్ళు పిచ్చి వాళ్ళయి పోతున్నారని వాళ్ళకు తెలియకుండా, జనాన్ని పిచ్చి వాళ్ళను చెయ్యొచ్చు... ఒక వాస్తవాన్ని చెప్పి ఒప్పించడం కష్టం!" అని! ఉగ్రవాదులకీ వీరికీ తేడా ఏమిటంటే వారికి మతపిచ్చి మాత్రవే ఉంటుంది. మూర?త్వంలో కొట్టుమిట్టాడే వీరికి కులపిచ్చి, వర్ణపిచ్చి, వర్గపిచ్చి, ప్రాంతీయ పిచ్చిలాంటివి ఎన్నో ఉంటాయి. మతపిచ్చి ఉన్న వాడు ఇతర మతస్తుల్ని ద్వేషిస్తాడు. కులపిచ్చిగాడు మాత్రం స్వంత మతంలోని మనుషుల్నే అంటరాని వాళ్ళుగా దూరం పెట్టి అవమానిస్తాడు. తన ఆధిక్యత చూపుకోవడమే వాడికి ముఖ్యం. ఇలాంటి పరిస్థితి గమనించి రాహుల్ సాంకృత్యయన్ ఏనాడో ఓమాట చెప్పారు. "ప్రతి మతం ఇతర మతానికి వ్యతిరేకం. కానీ, ప్రజల్ని పీడించడానికి అన్నీ ఏకమౌతాయి." నిజమే కదా? ఈనాటికీ పరిస్థితి మారలేదు-ఉగ్రవాది మతం పేరుతో బయటి నుండి మనపై దాడి చేస్తాడు. వీడు మన అగ్రవాది-మతం పేరుతోనే స్వదేశీయుల పైనే దాడులు చేస్తాడు. ఇద్దరి ఉన్మాదం ఒకటే కదా? ఇదే విషయం మీద ఒక ఇమామ్ ఏమన్నాడో చూడండి -''ఆత్మాహుతి ద్వారా స్వర్గానికి వెళ్ళడం ఖాయం -అని విశ్వసిస్తూ ఉంటే గనక, వారు తమను మాత్రమే పేల్చుకోవాలి. అంతే గాని ఇతరులను కాల్చడం దేనికీ? అది న్యాయమా?" అని ప్రశ్నించాడు ఇమామ్ తవ్‌హిడి. ''మతం ఒక ప్రమాదకరమైన మూర?త్వాన్ని నేర్పుతూ ఉంటుంది. అది చావుతో కూడా ముగిసిపోదు" అని అన్నారు ప్రముఖ జీవ పరిణామ శాస్త్రవేత్త రిచర్డ్ డాకిన్స్. ఆయన హేతువాది కూడా కాబట్టి అలా అన్నాడని అనుకుందాం. మరి హేతువాదంతోనూ, విజ్ఞాన శాస్త్రంతోనూ అంతగా సంబంధం లేని ప్రఖ్యాత ప్రకృతి కవి విలియం వర్డ్స్ వర్త్ కూడా అదే అభిప్రాయం ఎందుకు వెలిబుచ్చాడు- ఆలోచించాలి కదా? పైగా ఇద్దరూ బ్రిటీష్ వారే. వర్డ్స్ వర్త్ చెప్పిన మాట ఏమిటంటే -''శాంతి సౌఖ్యం, విశ్రాంతి ఇవ్వలేని మతం కంటే, ప్రకృతి ఆరాధనే ఉత్తమం? '' విశ్వవిఖ్యాత బ్రిటీష్ శాస్త్రవేత్త ఛార్లెస్ డార్విన్ తన మిత్రుడికి రాసిన ఒక ఉత్తరంలో మతం పట్ల తన అభిప్రాయం తెలియజేశాడు. జీసస్ మీద గాని, బైబిల్ మీద గాని, తనకు విశ్వాసం లేదని - ఆయన తన మిత్రుడు ఫ్రాన్సిస్ మెక్ డెర్మోట్ అనే యువ బారిస్టర్‌కు రాశాడు. ''న్యూ టెస్టమెంట్ మీద మీకు విశ్వాసం ఉందో లేదో దయచేసి తెలియజేయండి-నేను దాని బహిర్గతం చేయను" అని ఆ యువ బారిస్టర్ లేఖ రాస్తే-దానికి జవాబుగా డార్విన్ అలా రాశాడు. అయితే చాలా కాలానికి డార్విన్ చేతి రాతతో ఉన్న ఆ ఉత్తరం న్యూయార్క్‌లో వేలం వేశారు. అప్పుడు అది లక్షా తొంభయ ఏడువేలు పలికింది. ఆయువ బారిస్టర్ లేఖ రాసింది. 23 నవంబర్ 1880న అయితే, ఓ యాభై సంవత్సరాల తర్వాత అది వేలం వేయబడింది. డార్విన్ వ్యక్తిత్వానికి, చేతిరాతకు, అభిప్రాయానికి ఎంత విలువ ఉంటే, ఆ రోజుల్లోనే అంత డబ్బుకు వేలం వేయబడాలి? డార్విన్ మతం గురించి , దేవుడి గురించి ఎక్కడా ఏమీ చెప్పలేదు. జీవ పరిణామం ఎలా జరిగిందో రుజువులతో సహా తన సిద్ధాంతం ప్రతిపాదించాడు. అంతే ప్రపంచ వైజ్ఞానిక జగత్తు జేజేలు పలికింది. అదే క్రమంగా దైవ విశ్వాసకుల్ని ఆలోచనలో పడేస్తూ వస్తోంది. సహస్ర నామాలు వంటి విషయాలు దాటి అయ్యవార్లు రాలేకపోతున్నారు. అంతకు మించిన జ్ఞానం వారికి లేదని సామాన్య జనం గ్రహించుకోవాలి. ఎక్కువ శాతం ఉన్న చెడుని దాచేసి, కొద్దిగా ఉన్న మంచిని చూపి మత బోధకులు తమ మత గ్రంథాల డబ్బా కొట్టుకుంటూ ఉంటారు. పైగా తమకు తామే, తాము అభ్యుదయ వాదులమని రొమ్ము విరుచుకుంటూ ఉంటారు. మిత్-నుండి పుట్టితందే మైథాలజీ అయినప్పుడు అది చరిత్ర అని నిరూపించడానికి కొందరు విఫలయత్నం చేస్తుంటారు. అందుకే డా. బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. ''హేతువాదానికి నిలబడని వాదనలు విశ్వసించగూడదు. సమాజం చైతన్యవంతంగా పురోగమించాలంటే కాలాన్ని అనుసరించి నడుచుకోవాలి" - అని! అంతేకాదు ఇదే విషయాన్ని బ్రిటీష్ అమెరికన్ వక్త, జర్నలిస్ట్, విశ్వ విఖ్యాత రచయిత క్రిస్టోఫర్ హిచ్చెన్స్ మరింత స్పష్టంగా చెప్పారు. ''ఆధారం లేకుండా చెప్పబడుతున్న దేనినైనా..ఆధారం లేకుండానే తోసిపుచ్చవచ్చు-''అని! మతాచారాల మూఢ నమ్మకాల ఫలితంగా సాగిన హింసను కొంతైనా తగ్గించి, శాంతిని స్థాపించింది బుద్ధుడే. హిందూ పరిపాలకులెవరూ శాంతిని కోరుకోలేదు. హిందూ మతాన్ని, వేదాలను నమ్మని చార్వాకుల్ని ధర్మరాజు(మహా భారతంలోని పాత్ర కాదు) అనే పరిపాలకుడు నిర్దాక్షిణ్ణంగా హత్యలు చేయించాడు. ఆ చార్వాకుల స్ఫూర్తితోనే బుద్ధుడు నాస్తికత్వాన్ని ప్రచారం చేశాడు. బుద్ధుడు నేర్చిన నాస్తికత్వం అజితకేశకంబళి అనే భౌతికవాదితో జరిగిన చర్చలో నేర్చుకున్నదే! అందువల్ల బుద్ధుణ్ణి ఒక సామాజిక వాదిగా చూడాలి. దేవుడే లేడన్న బుద్ధుణ్ణి సైతం ఈ దేశంలో దేవుణ్ణి చేశారు. ఆయన జీవిత కథని ఆయన బోధనల్ని మార్చి రాశారు. చివరకు ఆయననే దశావతారాల్లో చేర్చుకున్నారు. కొన్నేళ్ళ క్రితం ఈ నేల మీద నడయాడిన చారిత్రక పురుషుడు. మహోన్నత వ్యక్తిత్వం గల గొప్ప సంఘ సంస్కర్త! బౌద్ధంలోని అహింసని హైజాక్ చేసిన మనువాదులు తాము అహింసా వాదులమని ప్రకటించుకుంటూ ఉంటారు. అదే నిజమైతే మరి వారు పూజించే జంతు బలులు, నర బలులు ఎందుకున్నాయి? శతాబ్దాలు గడిచినా ఇలాంటి ప్రశ్నలకు సమాధానం ఎందుకు దొరకడం లేదూ? ఏ మానవత్వాన్ని నిలపడానికి ఇవి సంస్కృతిలో భాగమయ్యాయి? దుష్టులను శిక్షిస్తున్నాడనే నెపం మీద ఇందుకు దుష్టులను సృష్టించడం దేనికీ? మానవులందరినే సద్బుద్ధితో సృష్టిస్తే సరిపోయేది కదా? ఈ కలహాలు, హత్యలు, దోపిళ్ళు, రేప్‌లు, యుద్ధాలు ఉండేవి కావు కదా? మొదట దుష్టులను సృష్టించడం, మళ్ళీ వాళ్ళను సంహరించడానికి ఆయుధాలు ఉపయోగించడం, హింసను ప్రేరేపించడం.. సున్నిత మనసులైన మావులు, శాంతి కాములకులు భరించలేరు కదా? జనాన్ని భయపెట్టి, అందులోంచి భక్తి పుట్టిస్తారా? భయపెట్టే తండ్రిని ఏ పిల్లలూ ప్రేమించరు. విశ్వ మానవ సౌభ్రాతృత్వం గురించి ఏ దేవుడైనా చెప్పాడా? లేదే! ఇవి సర్వకాల సర్వావస్థలకు ప్రామాణికం ఎలా అవుతాయి? ఏ మతమైనా నరకం పేరుతో భయపెట్టి, స్వర్గం పేరుతో ఆశపెట్టి భక్తులను లొంగదీసుకునేదే"-అని అన్నాడు రాబర్ట్ జి. ఇంగర్సాల్, అమెరికన్ రచయిత స్వేచ్ఛాలోచనకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చినవాడుబలులు, యజ్ఞాలు, యాగాలు హిందూ ధర్మంలో భాగమై ఉన్నప్పుడు, వేల ఏళ్ళ క్రితమే బుద్ధుడు వాటిని ఎందుకు వ్యతిరేకించాడో ఒక సారి ఆలోచించండి. వాటివల్ల కొంతమంది అగ్రవర్గాలకు ఏం మేలు జరిగేదో కాని, సామాన్యులు తీవ్రంగా నష్టంపోయేవారు. వాటివల్ల వ్యవసాయం బాగా దెబ్బతినేది. పశువులపై ఆధారపడ్డ ఇతర వృత్తుల వారిక్కూడా తీవ్ర నష్టం కలిగేది. ఇది కేవలం హిందూ మతానికే పరిమితమైలేదు. ఇతర మతాలలో కూడా ఉంది. ''దేవుడి పట్ల సమర్పణ భావం లేకపోతే జరిగే నష్టం ఏమీ ఉండదు. కాని, నైతికత లేకపోతే.. అన్నీ కోల్పోయినట్లే. నైతికత అనేది ప్రజల ఆస్థి"- అని అన్నారు. పెరియార్ ఇవి రామస్వామి తమిళనాడులోని శ్రీరంగ పట్నంలో శ్రీ రంగనాథ ఆలయం ఎదురుగా ఉన్న పెరియార్ విగ్రహం కింద పాలరాయి మీద చెక్కబడి ఉన్న సందేశం ఈ విధంగా ఉంది.

దేవుణ్ణి మరిచి మనిషికి కృతజ్ఞతలు చెప్పు
దేవుడు లేదు. దేవుడు అసలే లేడు!!
సమర్పణ భావం వ్యక్తిగత విషయం
నైతికత ప్రజల సొత్తు - ఇ.వి. రామస్వామి (17 సెప్టెంబర్ జయంతి)

దేశం నిండా వేల దేవాలయాలు కడితే నాస్తికుల మనోభావాలు దెబ్బతినలేదు. కాని ఒక దేవాలయం ఎదురుగా ఉన్న పెరియార్ సందేశం వల్ల ఆస్థికుల మనోభావాలు దెబ్బతిన్నాయి. అందుకు కొందరు కోర్టుకెక్కారు. '' భారత రాజ్యాంగం కల్పించిన హక్కు ప్రకారం ఎవరి అభిప్రాయం వారు కలిగి ఉండొచ్చు అది నేరం కాదు. - అని కోర్టు చెప్పడంతో కోర్టు కెక్కిన వారి నోళ్ళు మూతపడ్డాయి!



# పెండింగ్ కేసులు తేలేదెన్నడు!

న్యాయం ఆలస్యం కావడం అన్యాయం జరగడంతో సమానం. తక్షణ న్యాయం పరిపూర్ణ న్యాయం. భారత సుప్రీంకోర్టులో సుమారు 62,000 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. హైకోర్టుల్లో 5152921 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. దిగువ, జిల్లా కోర్టులలో సుమారు 3 కోట్ల 47 లక్షల వివాదాస్పద కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. పెండింగ్‌లో ఉన్న కేసులను ప్రస్తుత వేగంతో పరిష్కరించేట్లయితే... వివాదాస్పద కేసులన్నింటినీ కోర్టులు పరిష్కరించడానికి 300 సంవత్సరాలు పడుతుంది.

కేసులు పేరుకుపోవడానికి ప్రధాన కారణం దేశంలో న్యాయమూర్తులు లేకపోవడం. భారతదేశంలో న్యాయమూర్తుల సంఖ్య చాలా తక్కువ. ఆస్ట్రేలియాలో, ఒక మిలియన్ మందికి 42 మంది న్యాయమూర్తులు, కెనడాలో 75, బ్రిటన్లో 51, అమెరికాలో 107, భారతదేశంలో 1 మిలియన్ ప్రజలకు 11 మంది న్యాయమూర్తులు మాత్రమే ఉన్నారు. దిగువ కోర్టులలో 17,900 మంది న్యాయమూర్తులు పని చేస్తున్నారు. దేశానికి కనీసం 10,000 మంది న్యాయమూర్తులు అవసరం.

విచారకరమైన విషయం ఏమిటంటే దేశంలో 150 కేసులు 60 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్నాయి. 30 సంవత్సరాలకు పైగా 90,000 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. వివిధ కోర్టులలో 10 సంవత్సరాలకు పైగా 28.23 లక్షల కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. 5 సంవత్సరాలకు పైగా 60 లక్షల కేసులు పెండింగ్‌లో ఉన్నాయి.

కోర్టుల ఆధునీకరణ అవసరం. దేశంలోని అన్ని కోర్టులను కంప్యూటరీకరించాలి. న్యాయమూర్తులందరికీ ల్యాప్‌టాప్‌లు, వైఫై, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉచితంగా ఉపయోగించడంపై శిక్షణ ఇవ్వాలి. కోర్టులలో ఇంటర్నెట్ కనెక్టివిటీ, వీడియో కాన్ఫరెన్సింగ్ సౌకర్యాలు ఉండాలి. న్యాయమూర్తుల కోసం వేలాది పోస్టులు దేశంలో ఖాళీగా ఉన్నాయి, వీటిని భర్తీ చేయాల్సిన అవసరం ఉంది.

పెండింగ్‌లో ఉన్న కేసుల విషయంలో అలహాబాద్ హైకోర్టు దేశంలో అగ్రస్థానంలో ఉంది. అలహాబాద్ హైకోర్టులో 7.46 లక్షలకు పైగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. పంజాబ్, హర్యానా హైకోర్టులో 6.07 లక్షల కేసులు, మద్రాస్ హైకోర్టులో 5.7 లక్షలు, రాజస్థాన్ హైకోర్టులో 5.07 లక్షల కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. సిక్కిం హైకోర్టులో అత్యల్ప సంఖ్య ఉంది. 240 కేసులు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయి.

ఉత్తరప్రదేశ్ లోని వివిధ జిల్లా స్థాయి, దిగువ కోర్టులలో 82 లక్షల కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. మహారాష్ట్రలో 42 లక్షల వివాదాస్పద కేసులు ఉండగా, బీహార్‌లో 31 లక్షల కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. దేశంలోని వివిధ హైకోర్టులలో 3677089 సివిల్ కేసులు ఉండగా 1475832 క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. దీని రివర్స్ స్టోరీ దేశంలోని దిగువ కోర్టులలో ఉంది. ప్రస్తుతం దేశంలోని వివిధ జిల్లా కోర్టులు, దిగువ కోర్టులలో 25 మిలియన్ క్రిమినల్ కేసులు, 94.5 లక్షల సివిల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి.

న్యాయ ప్రక్రియను వేగవంతం చేయడానికి కోర్టుల కంప్యూటరీకరణ అవసరం. న్యాయ వ్యవస్థను బలోపేతం చేయడానికి న్యాయమూర్తుల సంఖ్యను పెంచాలి. ప్రభుత్వం ఈ దిశలో తీవ్రంగా కృషి చేసినప్పుడే...ప్రజలకు వేగంగా న్యాయం చేయాలనే కల నెరవేరుతుంది.

# పెద్దమ్మ తల్లి అభివృద్ధికి కృషి చేస్తా - వనమా వెంకటేశ్వరరావు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. జగన్నాధపురం ప్రజా పాలన :జగన్నాధపురం కనక దుర్గ అమ్మవారి(పెద్దమ్మతల్లి )దేవాలయం అభివృద్దే ధ్యేయంగా కార్యాచరణ చేపట్టామని లికొత్తగూడెం నియోజకవర్గం శాసన సభ్యులు వనమా వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాధపురం పెద్దమ్మ తల్లి దేవాలయం లో 1.69 కోట్ల వ్యయంతో 500 మంది సామర్థ్యం గల కల్యాణ మండపం నిర్మాణ పనులకు లివనమాలి శంకుస్థాపన చేశారు. దేవాలయంలో మూడు రోజుల పాటు నిర్వహించే పవిత్రోత్సవాలను ప్రత్యేక పూజలు చేసి లివనమాలి ప్రారంభించారు. ఈ సందర్బంగా వనమా మాట్లాడుతూ 2.21కోట్ల వ్యయంతో 700 మంది సామర్థ్యం గల కల్యాణ మండపం నిర్మాణపు పనులు శరవేగంగా సాగుతున్నాయన్నారు. 83 లక్షల వ్యయంతో 12 దుకాణ సముదాయాల నిర్మాణాన్ని ప్రారంభించనున్నామన్నారు. సుమారు 4 కోట్ల వ్యయంతో దేవాలయం చుట్టూ ప్రకార మండపం నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు పెద్దమ్మ తల్లి దేవాలయం ఒక చిరస్మరణీయం అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో దేవాలయాల అభివృద్దే ధ్యేయంగా కార్యాచరణ చేపట్టామన్నారు.

వనమా కు ఘన స్వాగతం : పవిత్రోత్సవాల సందర్బంగా పెద్దమ్మ తల్లి దేవాలయ పర్యటనకు వచ్చిన వనమాకు ఇ.ఓ సంకటాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది. పూజారులు వేదమంత్రాలతో ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో లిటి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్ర రావు, %ణజమీా% వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, ఇ.ఓ సంకటాల శ్రీనివాస్, ఎంపీపీ మడవి సరస్వతి, ఎంపీటీసీ మూడు ఉషారాణి సర్పంచ్ బాదావత్ అనిల్, టి.ఆర్.ఎస్ నాయకులు మంతపురి రాజుగౌడ్, మల్లెల శ్రీరామ్మూర్తి, పూసల విశ్వనాధం, కాల్వ భాస్కర్, చింతా నాగరాజు, నందానాయక్, బేతంశెట్టి విజయ్, బండి చిన్న వెంకటేశ్వర్లు, బండి లక్ష్మణ్, ఆడెపు చిన వెంకట్రామయ్య, గంధం వెంగళరావు, లక్ష్మీనారాయణ, ఇందు బాబు, కిలారు నాగమల్లేశ్వరరావు, బండపల్లి వెంకటనారాయణ, కొండం పుల్లయ్య, నాగి రెడ్డి, భూక్యా వీరన్న హరి బొందిలి కందుకూరి రాము, చిరంజీవి, రంజిత్, ప్రశాంత్, బాలాజీలి తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలి



మేడిపల్లి, జనవరి 08 (ప్రజాపాలన) : ప్రవేట్ హాస్పిటల్ యజమాన్యం పేద ప్రజలకు తక్కువ ఫీజులతో నాణ్యమైన వైద్యం అందించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, పీర్జాదిగూడ నగర మేయర్ జక్క వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. ఉప్పల్ నల్లచెరువు ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన ఏబిఆర్ న్యూరో హాస్పిటల్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, పీర్జాదిగూడ నగర మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన,నాన్యమైన వైద్యం అందించాలని కోరారు. ఏబిఆర్ హాస్పిటల్ ఎండి న్యూరో ఫిజీషియన్ డాక్టర్ వడ్డేపల్లి రఘురాం మాట్లాడుతూ ప్రజలకు తక్కువ ఖర్చులతో నాణ్యమైన వైద్యం అందించాలనేదే మా ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు గడ్డం రవి కుమార్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

బీరుపూర్, జనవరి 08 (ప్రజాపాలన):బీర్పూర్ మండలంలో విద్యుత్ సరపరాలో అంతరాయం ఏర్పడనుందని ఏఈ ప్రవీణ్ కుమార్ తెలియజేశారు. శనివారం రోజు 9వ తేదీన ఉదయం 9:30 నుండి సాయంత్రం 6:00 గంటల వరకు కొల్వాయి సబ్ స్టేషన్ పునరుద్దరణ మరియు మరమ్మతుల రీత్యా కొల్వాయి మరియు మంగెల సబ్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలకు విద్యుత్ లో అంతరాయం ఏర్పడనుందని వినియోగదారులు సహకరించగలరని ఏఈ ఒక ప్రకటనలో తెలిపారు.

## పంట కొనుగోలు కేంద్రాలు కొనసాగించాలి-ధర్మపురిలో రైతు ధర్నా

వెల్గటూర్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి



వెల్గటూర్, జనవరి 08 (ప్రజాపాలన) ధర్మపురి రాయపట్నం సబ్ స్టేషన్ వద్ద రైతు మహాధర్నాను విజయవంతం చేయాలని వెల్గటూర్ మండల రైతులకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి శుక్రవారం విజ్ఞప్తి చేశారు. శనివారం ఉదయం 10 గంటలకు జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో ధర్మపురి నియోజకవర్గ స్థాయి లోని రైతులు మహా ధర్నా పాల్గొని రైతులకు సంబంధించిన పంట కొనుగోలు కేంద్రాల రద్దును వెనక్కి తీసుకోవాలని అదేవిధంగా సన్నపు వడ్లు క్వింటాలుకి 2500 మద్దతు ధర ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తామని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వ్యవసాయ వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని కోరుతూ రైతు మహాధర్నా విజయవంతం చేయాలని ఆయన అన్నారు. రైతుల క్షేమం కోసం చేసే ఈ ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అని ఆయన పేర్కొన్నారు. వెల్గటూర్ మండలంలోని రైతులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొని విజయవంతం చేయగలరు అని విజ్ఞప్తి చేశారు.

## మున్నూరు కాపు సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సంజయ్

జగిత్యాల, జనవరి 08 (ప్రజాపాలన):జగిత్యాల పట్టణంలోని 14వ వార్డ్ కొత్తవాడ మున్నూరుకాపు సంఘం అభివృద్ధికై నూతన సంఘం భవనం నిర్మాణం కొరకు టియూఎఫ్ఐడిసి నిధులు15 పదిహేను లక్షల రూపాయలతో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణి వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ స్థానిక కౌన్సిలర్ కూతురు పద్మ(శేఖర్) కౌన్సిలర్లు కూతురు రాజేష్ పిట్ట ధర్మరాజు కుసరి అనిల్ కమిషనర్ మారుతి ప్రసాద్ డీఈ లచ్చిరెడ్డి తెరాస నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రైతు బాంధవుడు కేసీఆర్, ఆత్మ కమిటీ ప్రమాణ స్వీకారానికి హాజరైన ఎమ్మెల్యే వనమాలి





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. ప్రజా పాలన :లక్ష్మీదేవి పల్లి మార్కెట్ యార్డ్ లో ఆత్మ కమిటీ చైర్మన్ గా శ్రీ బత్తుల వీరయ్య మరియు డైరెక్టర్ల ప్రమాణ శ్రీకారానికి హాజరై న లిగౌరవనీయులు కొత్తగూడెం ఎమ్మెల్యే శ్రీ వనమా వెంకటేశ్వరరావు .లి ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమా మాట్లాడుతూ రైతే దేశానికి రాజు, నేను రైతు కుటుంబం నుంచి వచ్చిన వాడిని, రైతు కష్టాలు అంటే ఏంటి నాకు తెలుసు, కెసిఆర్ ప్రవేశపెట్టిన రైతుబంధు పథకం ఎంతో అద్భుతమైన పథకం అని, దేశంలో ఏ రాష్ట్రంలో ఈ పథకం లేదని, వనమా కుటుంబాన్ని నమ్ముకున్న వారికి ఎప్పటికీ అన్యాయం జరగదు అని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో లిరాష్ట్ర టిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీ వనమా రాఘవేంద్ర రావు ,లి జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ శ్రీ కంచర్ల చంద్రశేఖర రావు, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ శ్రీ కొత్వాల శ్రీనివాస రావు, కొత్తగూడెం సొసైటీ చైర్మన్ శ్రీ మండే వీర హనుమంత్ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీ కాపు సీత లక్ష్మి, ఎంపీపీ లు బాధావత్ శాంతి, భూక్యా విజయలక్ష్మి, జెడ్పీటీసీ లు బిందు చౌహాన్, బరపటి వాసు, ఎంపీటీసీ లు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సర్పంచులు, వార్డు మెంబర్లు, డైరెక్టర్లు టిఆర్ఎస్ నాయకులు వుకాంటి గోపాల్ రావు, %హీూ%. రజాక్, కాసుల వెంకట్, తూము చౌదరి, ఆళ్ల మురళి, కొట్టి వెంకటేశ్వర్లు, ఉమర్, బాగం మహేశ్వర రావు, మరియు స్థానిక టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, రైతు లు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పేరాయిగూడెం పంచాయతీ అభివృద్దే లక్ష్యం:'సర్పంచ్ నార్లపాటి సుమతి'





అశ్వరావుపేట ప్రజా పాలన : పేరాయి గూడెం పంచాయతీ అభివృద్ధి నా లక్ష్యం అని నార్లపాటి సుమతిఅన్నారు, పంచాయతీని మండలంలోని అగ్రగామిగా నిలపడానికి ఈమె మండల స్థాయి అధికారులతో ఎప్పటికప్పుడు అందుబాటులో మెలుగుతూ పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. వీధి దీపాలు వేయించటం రోడ్ల మరమ్మత్తులు, డ్రైనేజీలు దగ్గరుండి తీయించడం చేస్తున్నారు. ఎప్పటికప్పుడు వాటర్ ట్యాంక్ లు క్లీన్ చేయించడం, హరితహారం నర్సరీలను ,మొక్కలకూవాటరింగ్ చేయించడం వంటి కార్యక్రమాలు చేస్తూ పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తూ సమస్యలు పరిష్కారమే ధ్వేయంగ ముందుకు వెళ్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుమతి మాట్లాడుతూ పంచాయతీలోని ప్రతి ఒక్కరూ ఇంటి పన్నులు,పంపు బిల్లులు సకాలంలో చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించగలరని ఆమె కోరారు.

## కరోనా వ్యాక్సి నేషన్ డ్రై రన్ ను ప్రారంభించిన ఎంపీపీ




అశ్వారావుపేట, జనవరి 08, ప్రజాపాలన :అశ్వారావుపేట మండలంలోని వినాయక పురం గ్రామం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఈ రోజు కరోన వ్యాక్సిన్ డ్రై రన్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తొలిరోజు జిల్లాలో పలు కేంద్రాలలో పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల లో వ్యాక్సి నేషన్ డ్రై రన్ ప్రారంభించనున్నారని . రాష్ట్రంలో తొలి విడతలో భాగంగా ప్రభుత్వ ప్రైవేట్ హెల్త్ కేర్ సిబ్బందీ ఐసిడిఎస్ సిబ్బంది కి వ్యాక్సిన్ ను ఇవ్వనున్నారు. రెండవ దశలో ఫ్రంట్ లైన్ వారియర్స్,పోలీస్ అర్పీఆఫ్ పారిశుధ్య సిబ్బందికి, మూడవ దశ లో సీనియర్ సిటిజన్స్ కు టిక లు వేసేందుకు అన్ని యార్పట్లు పూర్తి చేశారని ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి గారు తెలిపారు . ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఎంపిడిఓ పి. విజయ, సీతారామరాజు,%తీఅ% వెంకటేశ్వర్లు,సర్పంచ్ సత్యవతి లలిత డాక్టర్స్ రాంబాబు,హరీష్ మరియు వైద్య సిబ్బంది శ్రీనివాస్ రావు ,రాజు, అంగన్వాడీ %ఎజూనశీ% సీత, సూపర్ వైజర్, విజయలక్ష్మి సౌజన్య మరియు ఆశ వర్కర్లు, లు తదితరులు పాల్గొన్నారు

## పేదల ను ఆదుకుంటున్న సీ.ఎం.ఆర్.ఎఫ్ రిలీఫ్ ఫండ్



బాలాపూర్ : ప్రజాపాలన : వ ం ేపా శ్ ్వ ర ం నియెాజకవర్గంలోనీ నాదర్గుల్ గ్రామానికి చెందిన బత్తుల సురేష్ గారి కుమార్తె లోహిత హార్మోన్స్ అభివృద్ధి వ్యాధితో బాధ పడుతూ ఉండటం తో అట్టి వ్యాధి చికిత్స నిమిత్తం సీ.ఎం.ఆర్.ఎఫ్, ఎల్. ఓ .సి. 2 లక్షల 50 వేల రూపాయలు మన తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నాదర్గుల్ ది భాగ్యనగర్ సహకార సొసైటీ బ్యాంక్ చైర్మన్ మర్రి నర్సింహా రెడ్డి , సోషల్ మీడియా ఇంచార్జ్ పన్నాల కృష్ణారెడ్డి, టిఆర్ఎస్ నాయకులు శ్రీరాములు ముదిరాజ్, కోటగిరి జంగయ్య, విజయ్, సందీప్, నిష్కాంతి రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు,

## ఎస్సై విగ్రహానికి మంత్రి హాజరు



బాలాపూర్ :ప్రజాపాలన : మీర్పేట్ పోలీస్ స్టేషన్ వీధి నిర్వహణ ఎస్.ఐ వెంకటరెడ్డి వివాహానికి మహేశ్వరం నియోజక వర్గంలో పలు వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మన తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి తో పాటు పలువురు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. భీమిడి జంగారెడ్డి, బరంపేట కార్పొరేషన్ టిఆర్ఎస్ అధ్యక్షులు రామిడి రామ్ రెడ్డి, సంరెడ్డి వెంకట రెడ్డి, మీర్పేట్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, కాశి రెడ్డి, తదితరులు బంధుమిత్రులతో పాల్గొన్నారు.

## కోవిడ్ 19మొబైల్ టీమ్ సమన్వయం పరిశీలన



బాలాపూర్ : ప్రజాపాలన : నమోదు అయిన పాజిటివ్ కేసెస్ నివేదిక ప్రకారం నమోదు అయిన ప్రాంతములలో పాజిటివ్ కేసెస్ యొక్క ప్రైమరీ, సెకండరీ కాంటాక్ట్స్ కి పరీక్షలు నిర్వహించవలయును. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు, కాలనీ వెల్ఫేర్ కమిటీ నాయకుల కోరిక మేరకు, అదేవిధముగా ఓల్డ్ ఏజ్ హెూమ్స్, అనాధ ఆశ్రమములను గుర్తించి వారికి పరీక్షలు నిర్వహించారు. మున్సిపల్ అధికారుల సహకారముతో మున్సిపల్ సిబ్బందికి మరియు వీధి వర్తకులకు పరీక్షలు నిర్వహించవలయున అన్నారు. "కోవిడ్ -19 మొబైల్ టీం" సమన్వయం చేసుకొని, సమయపాలన పాటించి, ప్రణాళిక ప్రకారం విధులు నిర్వర్తించారు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది డాక్టర్ ఉమా దేవి, సూపర్వైజర్ గోవర్ధన్ రెడ్డి, పద్మశ్రీ, సి హెచ్ వో నర్సింగ్ రావు, ఏ. ఎన్ ఎం ఎస్, ఆశ వర్కర్లు, పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ శ్మశాన వాటిక మరియు పల్లె ప్రకృతి వనలను పరిశీలించిన ఎంపీపీ ఎంపిడిఓ



అశ్వారావుపేట, ప్రజాపాలన :అశ్వారావుపేట మండలంలోని వినాయక పురం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్మశాన వాటిక డంపింగ్ యార్డ్ పల్లె ప్రకృతి వనాలను శుక్రవారం మన అశ్వారావుపేట ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి గారు పరిశీలించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన వాటిని ఆయన పరిశీలించారు. ప్రజలకు ఎంతో ఉపయోగ పడే విధంగా ప్రభుత్వం వీటిని నిర్మించిందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్మించిన వీటిని ప్రజలు వినియోగించుకోవాలని ఆయన ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఎంపిడిఓ విజయ, సీత రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## అంబులెన్స్‌ను పరిశీలించిన జిల్లా కోఆర్డినేటర్



మధిర, జనవరి 08 (ప్రజాపాలన) : మధిర ప్రభుత్వ ఆస్పత్రిలోనే 108 అంబులెన్సు మరియు 102 అమ్మఒడి అంబులెన్సు ను జిల్లా కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు గారు శుక్రవారం తనిఖీ చేయడం జరిగింది అత్యవసర సమయంలో వినియోగించే పరికరాల యొక్క పనితీరును మరియు అత్యవసర సమయాల్లో రోడ్ యాక్సిడెంట్ లు మరియు గర్భిణీ స్త్రీలు కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో 108 అంబులెన్సు వినియోగించుకోవాలని చెప్పడం జరిగింది మధిర108 అంబులెన్స్ లో పనిచేస్తున్న సిబ్బంది పనితీరును అభినందించారు ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ లంక సురేష్ పైలెట్ శ్రీనివాసు ఈ ఎన్ టి గజ్జలకొండ శివ నాగేశ్వరరావు పైలెట్ సెల్వ రాజు 102 కెప్టెన్ కోటేశ్వరరావుఉన్నారు.

# గర్భవతుల విషయంలో ఇవన్నీ అనుమానాలేనా..

'పెద్దల మాట చద్ది మూట', 'బామ్మ బాట బంగారు బాట' ఇలాంటి పదాలు తరచూ వింటూనే ఉంటాం. ఆ తరువాత విసుక్కుంటూనే ఉంటాం. 21వ శతాబ్దంలో కూడా ఈ మాటలేంటి? ఈ నమ్మకాలంటి? అనే వారే ఎక్కువ. పెద్దలు చెప్పే కొన్ని మాటలు విసుగు తెప్పించినా, వాటిల్లో బోలడంత అర్థం దాగి ఉంటుంది. వారు చెప్పేవన్నీ జీవనసత్యాలే కానీ, పోచుకోలు కబుర్లు కావు అన్న విషయం కొన్నిసందర్భాలలో సశాస్త్రీయంగా రుజువైంది కూడా! ముఖ్యంగా గర్భవతిగా ఉన్న స్త్రీ విషయంలో పెద్దలు ఎన్నో జాగ్రత్తలు చెబుతుంటారు. పుట్టబోయేది మగపిల్లవాడా? ఆడపిల్లా? అన్న విషయాన్ని కూడా అంచనా వేసి చెబుతుంటారు. వారి అంచనాలు, జోస్యాలు చాలా వరకూ నిజమవుతుంటాయి కూడా! అందుకే వారి మాటలను తోసిపారేయకూడదు. గర్భవతుల విషయంలో వారు చెప్పే నమ్మకాలు, అంచనాల గురించి....

తొందరపడి చెప్పకూడదు: ఆడపిల్ల నెలతప్పిన విషయాన్ని అందరికీ వెంటనే చెప్పకూడదు అంటూంటారు ఇంట్లోని పెద్దవారు. దానికి వారు చెప్పే కారణాలు ఇవి. అందరి మనస్సులు స్వచ్ఛంగా ఉండవు. మనకి మంచి జరుగుతోందని తెలిస్తే బాధపడేవారే ఎక్కువగా ఉంటారు కనుక, ఈ విషయాన్ని వెంటనే అందరికీ చెప్పద్దొంటారు. నాలుగైదు నెలల తరువాత చెబితే ఎలాంటి సమస్య రాదు అన్నది వారి వాదన.

నిజం: వీరి మాటలు నూటికి నూరుపాళ్ళు నిజమే! వారి మాటలను కొద్దిసేపు పక్కన పెడితే వెంటనే అందరికీ చెప్పడం మంచిది కాదు. తొలి నెలల్లో గర్భస్రావం కావడానికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అదే నాలుగైదు నెలలు తరువాత అయితే గర్భస్రావం అయ్యే అవకాశాలు చాలా వరకూ తగ్గిపోతాయి. సో....గర్భవతి అయిన విషయాన్ని వెంటనే కాకుండా కాస్త నెమ్మదిగా బయటప్రపంచానికి తెలియజేస్తేనే బెటర్! కాకపోతే వ్యక్తిగత అంశాలనూ, చుట్టు పక్కల ఉండే పరిస్థితులను కూడా పరిగణనలోకి తీసుకోవాలి.

గుండెల్లో మంటకీ, జుత్తుకీ లింకు: గర్భవతులకు కొన్ని సార్లు గుండెల్లో మంటగా అనిపిస్తూ ఉంటుంది. అప్పుడప్పుడూ వాంతులు కూడా అవుతుంటాయి. ఈ విషయాన్ని గమనించిన ఇంట్లోని వారు కడుపులో ఉన్న బిడ్డకి జుత్తు ఎక్కువగా ఉన్నట్టుంది. అందుకే ఈ మంట, వాంతులు అని అంటూంటారు.

నిజం: వీరి మాట ముమ్మాటికి నిజం అన్న విషయం పరిశోధనల ద్వారా కూడా రుజువైంది. కడుపులో ఉన్న బిడ్డ జుత్తుకీ, గర్భవతి గుండెల్లో మంటకీ అవినావ సంబంధం ఉందన్న విషయం హావ్‌కిన్స్ యూనివర్సిటీ వారు నిర్వహించిన అధ్యయనంలో వెల్లడైంది. సుమారు 70 మంది గర్భవతుల మీద వీరు అధ్యయనం నిర్వహించారు. గుండెల్లో మంట, వాంతుల సమస్యతో బాధపడే తల్లులకు పుట్టిన పిల్లల జుత్తు ఒత్తుగా, పొడవుగా ఉండగా, పై లక్షణాలు లేని తల్లులకు పుట్టిన పిల్లల్లో కొందరికి జుత్తు మామూలుగా ఉండడాన్ని వీరు గుర్తించారు. దీన్ని బట్టి ఇంట్లో బామ్మలు, అమ్మమ్మలు చెప్పే మాటలు నమ్మితీరాల్సిందే అంటున్నారు నిపుణులు.

అరటిపండు తింటే అబ్బాయి: మన ఇంట్లో ఉండే పెద్దలు గర్భవతులను అరటిపండు తినమంటూ తరచూ చెబుతుంటారు. అలా తింటే అబ్బాయి పుడతాడని వీరి నమ్మకం. అదేంటి? అరటిపండు తింటే అబ్బాయి లేకపోతే అమ్మాయి పుడుతుందా? అసలు ఇది ఎలా సాధ్యం? ఇది నమ్మదగిన విషమేనా అనిపించవచ్చు. వారి మాటల్లో నిజానిజాలు ఎలా ఉన్నా, వారి మాటను వింటే ఆరోగ్యమే తప్ప ఆరోగ్య హాని జరగదు.

నిజం: బామ్మలు, అమ్మమ్మలు తరచూ చెప్పే ఈ మాటలో బోలెడం నిజం ఉంది. అరటిపండులో ఉండే పొటాషియం, ఇతర పోషకాలు హార్మోన్ల స్థితి మారడానికి దోహదం చేస్తాయి. ఇలా మారడం అనేది అబ్బాయి పుట్టడానికి దోహదం అవుతుందన్న విషయం పలు పరిశోధనల్లో వెల్లడైంది. కాకపోతే కేవలం అరటిపండు తినడం వలనే కచ్చితంగా అబ్బాయే పుడతాడా? అన్న విషయాన్ని మాత్రం వీరు నిర్ధారించలేకపోతున్నారు.

ఎక్కువ నొప్పులు వస్తుంటే అబ్బాయే: మగపిల్లల కన్నా ఆడపిల్లలే చాలా త్వరగా బయటకి వస్తారు అని మన పెద్దలు, నమ్ముతుంటారు. గర్భవతి ప్రసవవేదన ఎక్కువ పడుతుంటే అబ్బాయి పుడతాడని అంటూంటారు. ఆడపిల్ల పుట్టిన తరువాత ఏడిపిస్తే, మగపిల్లలు పుట్టక ముందు ఏడిపిస్తారు అన్నది మన అమ్మమ్మలు, బామ్మల మాట. నిజానికి ఈ నానుడిని పరిగణనలోకి తీసుకోవలసిన అవసరం లేదు. ఏ బిడ్డ ఐునా తల్లికి ప్రవసవేదన తప్పదు. కానీ పెద్దల మాట నిజమే అన్న విషయం కొన్ని అధ్యయనాల్లో స్పష్టమైంది.

నిజం: ఆరుగంటల కన్నా ఎక్కువ సేపు ప్రసవవేదన అనుభవించిన గర్భవతులకు మగపిల్లలు పుట్టిన విషయాన్ని కొన్ని అధ్యయనాలలో స్పష్టమైంది. సుమారు నాలుగు సంవత్సరాల పాటు పలువురు గర్భవతుల మీద అధ్యయనం నిర్వహించిన అనంతరం, ఆడపిల్ల కన్నా మగపిల్లలు ఆలస్యంగా పుట్టడాన్ని వీరు గమనించారు. దీనికి కారణాన్ని కూడా వీరు చెబుతున్నారు. ఆడపిల్ల కన్నా మగపిల్లలు మూడు ఔన్సుల బరువు ఎక్కువగా ఉంటారనీ, అందుకే ప్రసవవేదన ఎక్కువగా ఉంటుందనీ చెబుతున్నారు. కొన్ని సార్లు ఆడపిల్లలకు కూడా ప్రసవవేదన ఎక్కువగానే ఉంటుంది కనుక పై మాటలను నమ్మడానికీ లేదు, అలాగని కొట్టిపారేయలేం కూడా!

చనిపోయినవారి దగ్గరకు వెళ్ళకూడదు: గర్భవతులు చనిపోయిన వారిదగ్గరకు వెళ్ళకూడదని పెద్దలు చెబుతుంటారు. ఎంత దగ్గరవారైనా సరే చూడడానికి వెళ్ళొద్దని గట్టి ఆంక్షలే విధిస్తారు. కానీ అలా వెళ్ళడం మంచిది కాదు అంటున్నారు నిపుణులు.

నిజం: చనిపోయిన వారిని చూసిన వెంటనే బాధ కలగడం సహజం. అది గర్భస్థ శిశువు మీద తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది. తల్లి తీవ్రమైన ఒత్తిడికీ,



భావోద్వేగానికి గురైతే ఆ ప్రభావం గర్భస్థ శిశువు మీద పడుతుంది అంటున్నారు నిపుణులు. ఒత్తిడి, ఆందోళన వంటికి గర్భస్రావం కావడానికీ, లేదా నెలలు నిండకుండానే ప్రసవం కావడానికి కారణం కావచ్చు కనుక, పెద్దల మాటలు విని చనిపోయిన వారిని చూడకుండా ఉంటేనే మంచిది.

పొట్ట ఆధారంగా లింగ నిర్ధారణ: ఇప్పుడున్నట్టుగా పూర్వకాలంలో స్కానింగులు అవీ ఉండేవి కావు. గర్భవతి పొట్టను చూసే పుట్టబోయేది మగబిడ్డా, ఆడబిడ్డా అన్నది అంచనా వేసేవారు. పొట్ట కిందికి ఉంటే మగపిల్లవాడనీ, పొట్ట పైకి ఉంటే ఆడపిల్లని చెప్పేవారు.

నిజం: ఈ అంచనా పూర్తిగా నిరాధారమైందే అంటారు నిపుణులు. పొట్ట స్త్రీ ఆక ృతి మీద ఆధారపడి ఉంటుంది తప్ప లోపల ఉన్న బిడ్డను అనుసరించి కాదని చెబుతున్నారు వారు. ఈ విషయానికి సంబంధించి ఇప్పటి వరకూ శాస్త్రీయ రుజువులేవీ లేకు కనుక ఇది మూఢనమ్మకమే అనుకోవచ్చు.

కుంకుమ పువ్వుతో రంగు: స్త్రీ గర్భవతి అని తెలియగానే పాలల్లో కుంకుమ పువ్వు వేసుకుని తాగమని సలహా ఇస్తుంటారు ఇంట్లో ఉండే అమ్మమ్మలు, బామ్మలు. కుంకుమపువ్వు కలిపిన పాలు తాగితే కడుపులో ఉండే బిడ్డ మంచి రంగుతో పుడతాడని వారి నమ్మకం.

నిజం: ఈ విషయం కూడా శాస్త్రీయంగా ఇంత వరకూ రుజువు కాలేదు. కాకపోతే పాలల్లో కుంకుమ పువ్వు వేసుకొని తాగడం వలన తల్లీ, బిడ్డా ఆరోగ్యం చక్కగా ఉంటుంది.

## శీతల పానీయాలతో సంతానలేమి!

శరీర పోషణకోసం అంటూ మనం తీసుకునే ఆహార పానీయాల్లో కొన్ని నేడు మన ఆరోగ్యాన్నే దెబ్బ తీసే పరిస్థితులు తయారవుతున్నాయి. ఒక దశలో పునరుత్పత్తి వ్యవస్థనే నిర్జీవంగా మార్చేస్తున్నాయి. ప్రత్యేకించి సోడాలు, ఇతర శీతల పానీయాలు (సాఫ్ట్ డ్రింక్స్) కొన్ని సేవించడం వల్ల స్త్రీ పురుషులు ఇరువుల్లోనూ సంతాన లేమి సమస్యలు తలెత్తుతున్నాయి. గమనిస్తే, దాదాపు అన్నిరకాల శీతల పానీయాల్లోనూ క ృత్రిమ తీపిని కలిగించే ఆస్పరేటమ్ అనే పదార్థం కనపడుతుంది. ఇది ఎండోక్రైన్ గ్రంథుల మీద దుష్ప్రభావాన్ని చూపుతుంది. ఫలితంగా హార్మోన్ల అసమతుల్యత ఏర్పడి, ఇది కూడా సంతానోత్పత్తి సమస్యలకు కారణమవుతుంది. సోడాలు, శీతలపానీయాలను అతిగా సేవించే స్త్రీలలో అండాశయ సమస్యలు ఏర్పడటంతో పాటు పీ.ఎమ్. ఎస్ (ప్రీ మెన్‌స్టురల్ సింటమ్స్) లో హెచ్చు తగ్గులు ఏర్పడతాయి. ఈ ఆస్పరేటమ్ వల్ల సంతానోత్పత్తి సమస్యలతో పాటు గర్భస్రావాలు, గర్భస్థ శిశు వైకల్యాలు ఏర్పడే ప్రమాదం కూడా ఉంది.

ఆస్పరేటమ్‌లో సహజంగానే ఫినైలలానిన్, ఆస్పెర్టిక్ యాసిడ్ అనే రెండు ఆమ్లాలు కూడా ఉంటాయి. వీటిని ఇతర అమైనో ఆమ్లాలతో కలిపి సేవిస్తే హానికరమేమీ కాదు. అలా మరి వేటితోనూ కలపకుండా విడిగా సేవిస్తే, శరీర కణాలు చనిపోయే అవకాశం ఉంది. మరీ ఎక్కువగా సేవిస్తే, పురుషుల వీర్యకణాలు, స్త్రీల అండకణాలు దాదాపు 90 శాతం దాకా నశించే ప్రమాదం ఉంది.

ఎక్కువ తీయగా ఉండే ఇలాంటి పానీయాలు ఏవి తాగినా, వ్యాధి నిరోధక శక్తి క్షీణిస్తుంది. సంతానోత్పత్తికి అతి ముఖ్యమైన అంశాలు శరీరంలో తగ్గిపోతాయి. హార్మోన్ల అసమతుల్యతతో పాటు ఊబకాయం వచ్చేస్తుంది.

శీతల పానీయాలు ఎక్కువగా తాగే పురుషుల్లో వీర్యకణాల సంఖ్య, జీవత్వం, వాటి చలనశక్తి తగ్గే అవకాశం ఉంది. సోడాల్లో ఆమ్లాలు మరీ ఎక్కువ గా ఉంటాయి. వీటివల్ల పీ. హెచ్. శాతం మారిపోతూ ఉంటుంది. పీ. హెచ్ ఎక్కువైతే, ఫోషకాలు నిలవవు. దీనివల్ల వీర్యకణాల ఆకారం మారడం, నాణ్యత లోపించడం, లేదా వీర్యకణాలు చనిపోవడం జరగవచ్చు. వీటిల్లో ఉండే బిస్ ఫినాల్-ఎ (బిపిఎ) అనే రసాయనం వల్ల పురుషుల వీర్యద్రవం, నాణ్యత క్షీణిస్తాయి.

శీతల పానీయాల్లో ఎక్కువ గా కెఫిన్ కలుస్తుంది. ఫ్రక్టోస్ కూడా ఉంటుంది. స్త్రీలల్లో వీటివల్ల అండాశ య సమస్యలు, సంతానోత్పత్తి సమస్యలు ఎక్కువవుతాయి. కెఫిన్ కారణంగా, రక్త నాళాలు ముడుచుకుపోవడంతో, గర్భాశయంలోకి రక్తప్రసరణ తగ్గిపోతుంది. దీనివల్ల రుతుక్రమం దెబ్బతింటుంది. కెఫిన్, ఆస్పరటేమ్, ఫ్రక్టోస్ ఈ మూడింటినీ కలిపి సేవించడం వల్ల సెక్స్ హార్మోన్లు, హార్మోన్ గ్రాహకాల పై దుష్ప్రభావం పడటంతో వంధ్యత్వం కలుగుతుంది. అందుకే సంతానం కోరుకునే స్త్రీ పురుషులు ఇరువురూ సోడా, శీతల పానీయాలకు దూరంగా ఉండడం ఎంతో మేలు.

# పీసీఓడీ సమస్యకు హెూమియో వైద్యం



ప్రస్తుత ఆధునిక కాలంలో మానవుడి జీవన విధానంలో ఎన్నో మార్పులు వచ్చాయి. సరైన ఆహార నియమాలు పాటించకపోవడం, అధిక మానసిక ఒత్తిడికి లోనవడం, వ్యాయామాలు చేయకపోవడం వంటి వాటివల్ల చాలా మంది ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. వీరిలో ఎక్కువ శాతం స్త్రీలను వేధిస్తున్న సమస్య పీసీఓడీ. ఈ సమస్య ఉన్న మహిళల్లో హార్మోన్ల అసమతుల్యత ఏర్పడుతతుంది. దీనివల్ల వీరిలో రుతుచక్ర సమస్యలు తలెత్తుతాయి. యుక్తవయస్సు వారిలో తొలిత మొటిమలు, అవాంఛిత రోమాలు, అధిక బరువు వంటివి వస్తాయి. దీనికి సరైన చికత్స తీసుకోకుండా నిర్లక్ష్యం చేస్తే డయాబెటిస్, గుండె సంబంధిత వ్యాధులకు దారి తీసే అవకాశాలు ఉన్నాయి.

పీసీఓడీ అంటే: అపరిపక్వమైన అండం (ఇమ్మెచ్యూర్ ఫాలికల్) నీటి బుడగల వలే మారి అండాశయపు గోడలపై ఉండిపోవడాన్ని పాలిసిస్టిక్ ఒవేరియన్ డిసీజ్ (పీసీఓడీ) అంటారు. సాధారణంగా రుతుచక్రం ఉన్న మహిళల్లో నెలసరి అయిన 11-14 రోజుల మధ్య నెలకు ఒక అండాశయం నుంచి అండం విడుదలయి ఫలదీకరణకు సిద్ధంగా ఉంటుంది.

కానీ పీసీఓడీ ఉన్న మహిళల్లో అండాశయం నుంచి అండం విడుదల కాకుండా, అపరిపక్వత చెందిన అండాలు, నీటి బుడగల్లా మారి అండాశయపు గోడలపై కనిపిస్తాయి. ఇలా రెండు అండాశయాలపై నీటి బుడగలు కనిపిస్తే... వైద్య పరిభాషలో దాన్ని బైలేటరల్ పీసీఓడీ అంటారు.

కారణాలు: ఈ సమస్యకు కచ్చితమైన కారణాలు తెలియలేదు. కానీ కొన్ని జన్యుపరమైన, వంశపారంపర్య అంశాల వల్ల ఈ సమస్య తలెత్తే అవకాశం ఉంది. ఎఫ్ఎస్‌హెచ్, ఎల్‌హెచ్, ఈస్ట్రోజన్, టెస్టోస్టిరాన్ హార్మోన్ల అసమతుల్యత, సరైన జీవన శైలి లేకపోవడం, జంక్‌ఫుడ్స్ ఎక్కువగా తీసుకోవడం, అధిక మానసిక ఒత్తిడి వంటి వాటివల్ల ఈ సమస్య ఏర్పడవచ్చు.

ఇన్సులిన్ రెసిస్టెన్స్: దీనివల్ల రక్తంలో ఇన్సులిన్ శాతం పెరిగి, టెస్టోస్టిరాన్ హార్మోన్ స్థాయిలు పెరుగతాయి. ఇది స్థూలకాయానికి దారితీసి, పీసీఓడీ సమస్యను ప్రేరేపిస్తుంది.

లక్షణాలు: నెలసరి రాకపోవడం, నెలసరిలో ఎక్కువ రక్తస్రావం అవ్వడం, నెలసరి సరిగా వచ్చినా అండాశయం నుంచి అండం విడుదల కాకపోవడం, ముఖం, వీపు భాగంలో మొటిమలు, చర్మం ముడతలు, మెడ భాగంలో మందంగా, నల్లగా మారడం, సంతానలేమి సమస్యను ఎదుర్కోవడం, తలనొప్పి, బరువు పెరగడం, జుట్లు రాలిపోవడం, ముఖం, ఛాతీపై మగవారి మాదిరిగా వెంట్రుకలు ఎక్కువగా రావడం గమనించవచ్చు.

దుష్ఫలితాలు: టైప్-2 డయాబెటిస్, గుండె జబ్బులు, కొలెస్టిరాల్ సమస్యలు, అధిక రక్తపోటు, ఎండోమెట్రియల్ క్యాన్సర్ వంటి సమస్యలకు పీసీఓడీ దారితీస్తుంది.

తీసుకోవల్సిన జాగ్రత్తలు: జీవన విధానంలో తగిన మార్పులు చేసుకోవడం ద్వారా... ముఖ్యంగా ఒత్తిడిని తగ్గించుకోవాలి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. బరువును అదుపులో ఉంచుకోవడం ద్వారా డయాబెటిన్, అధిక రక్తపోటు, కొలెస్టిరాల్ వంటి సమస్యలకు దూరంగా ఉండవచ్చు.

హెూమియోకేర్ ఇంటర్నేషనల్ వైద్యం: హెూమియోకేర్ ఇంటర్నేషనల్‌లో అందించే జెనెటిక్ కాన్‌స్టిట్యూషనల్ చికిత్సా విధానం ద్వారా హార్మోన్ల అసమతుల్యత వల్ల ఏర్పడే వ్యాధులను సమర్థవంతంగా నియంత్రణలో ఉంచే అవకాశం ఉంటుంది. అంతేకాకుండావ్యాయధి సంబంధిత కాంప్లికేషన్లు ఉన్నా, వాటిని తప్పక నియంత్రించవచ్చు. యుక్తవయస్సులోనే దీనికి సరైన చికిత్స తీసుకోవడం వల్ల సంతాన లేమి, ఒబెసిటీ వంటి దుష్ఫలితాల నుంచి కాపాడుకోవచ్చు.

## రుతుచక్ర సమస్యకు శాశ్వత పరిష్కారం



స్త్రీలలో రుతుక్రమం చక్కటి ఆరోగ్యానికి నిదర్శనం. అలాంటిది నేటి కాలంలో ప్రతి 10 మందిలో స్త్రీలలో 9 మంది వరకు తమ జీవితకాలంలో ఏదో ఒక రుతుచక్ర సమస్యతో బాధపడుతూ ఉంటారు. వీటి వలన మానసిక ఆందోళన, నీరసం, పని మీద ఏక్రాగత కోల్పోవడం జరుగుతుంది. సాధారణంగా రుతుచక్రంలో మార్పులు- రజస్వల, ప్రెగ్నెన్సీ, ప్రసవం, రుతుచక్రం ఆగిపోయే సమయం వరకూ కనిపిస్తాయి. వీటన్నిటికీ ఎలాంటి వైద్యం అవసరం లేదు. కానీ ఇవి కాకుండా అనేక కారణాల వల్ల రుతుచక్ర సమస్యలు వస్తూంటాయి. వాటిలో ముఖ్యమైనవి- పీసీఓడీ, థైరాయిడ్, ఫైబ్రాయిడ్స్, మెనోపాజ్ వంటి వాటికి తప్పనిసరిగా చికిత్స తీసుకోవాలి.

రుతుచక్ర సమస్యలో రకాలు

అమినోరియా: సాధారణంగా స్త్రీలలో రుతుక్రమం రాకపోవడాన్ని అమినోరియా అంటారు. దీనిని రెండు రకాలుగా విభజించవచ్చు.

1) ప్రైమరీ అమినోరియా: స్త్రీలు యుక్త వయస్సుకు వచ్చినప్పటికీ అంటే 16 వయస్సు తర్వాత కూడా రుతుచక్రం ప్రారంభం కాకపోవడం.

కారణాలు: క్రోమోజోమల్ లేదా జన్యుపరమైన కారణాలు- ముఖ్యంగా 5-అల్ఫా రిడక్టేజ్ హార్మోన్ ఉత్పత్తి కాకపోవడం వలన స్త్రీ, పురుష లింగ లక్షణాలు సరిగా వ్యత్యాసాన్ని చూపలేవు.

సమస్యలు: టర్నర్స్ సింద్రోమ్ వంటి సమస్యలు, గర్భాశయ నిర్మాణ మార్పులు, సిస్టిక్ ఫైబ్రోసిస్, కుషింగ్స్ సింద్రోమ్, ఎడ్రినల్ గ్రంథి సమస్యల కారణంగా అమినోరియా వచ్చే అవకాశం ఉంది. ఇంతే కాకుండా బరువు తగ్గడం , మానసిక ఒత్తిడి, గర్భాశయ ఇన్‌ఫెక్షన్ లేదా క్యాన్సర్ నివారణ మందులు, యాంటీ డిప్రెషన్ మాత్రలు వాడటం వల్ల కూడా ఈ అమినోరియా సమస్య ఏర్పడుతుంది.

2) సెకండరీ అమినోరియా: (సాధారణంగా సంతానోత్పత్తి సమయంలో స్త్రీలలో నెలసరి రాకపోవడాన్ని సెకండరి అమినోరియా అంటారు) అంతవరకూ బహిష్టు ప్రక్రియ సక్రమంగా ఉండి, సంతానోత్పత్తి దశలో మాత్రం 3 నెలల వరకు బహిష్ఠు కాకపోవడాన్ని సెకండరీ అమినోరియా అంటాం.

కారణాలు: గర్భధారణ, పిల్లలకు పాలు ఇచ్చే సమయంలో తల్లికి కూడా నెలసరి రాదు.

దీని కోసం ఎలాంటి చికిత్స అవసరం లేదు. మెదడులో హైపోథాలమస్‌లోని పిట్యుటరీ గ్రంథి, అన్ని హార్మోన్లను ప్రభావితం చేస్తుంది. ఈ గ్రంథి ఉన్న ప్రాంతంలో కణితులు ఏర్పడటం వల్ల లేద అధిక ఒత్తిడి వల్ల దీని పనితీరులో సమస్యలు పీసీఓడి, కొన్ని గర్భనిరోధ మాత్రలు వాడటం వల్ల కొన్ని రకాల యాంటీ డిప్రెషన్ మందుల వాడకం వల్ల ఎక్కువ సార్లు 'డైలటేజ్ అండ్ క్యూరీటేజ్' చేయడం, ఫైబ్రాయిడ్ తొలగింపు వంటి ఎండోమెట్రియం పొరలు ఏర్పడని పరిస్థితి సెకండరీ అమోరియాకు దారి తీసింది.

ఆలిగోమోనోరియా: రుతుచక్రం ప్రకారం 35 నుంచి 40 రోజుల కంటే ఎక్కువ రోజులకు రుతుస్రావం రావడం లేదా నెలసరి సమయంలో 30 మి.లీ కంటే తక్కువ రుతుస్రావం కావడాన్ని కూడా ఆలిగోమోనోరియా అంటాం.

కారణాలు: పీసీఓడీ, పిట్యుటరీ గ్రంథి కణితులు, నెలసరి ఆగిపోయే సమయంలో ఆలిగోమోనోరియా ఏర్పడే అవకాశం ఉంది.

మెట్రోరేజియా: రెండు రుతుచక్రాల మధ్యలో రుతుస్రావం కావడాన్ని మెట్రోరేజియా అంటారు. ముఖ్యంగా అండం విడుదల అయ్యే సమయంలో ఇది కనిపించే అవకాశం ఉంది.

కారణాలు: అడినోమూన్, ఎండోమెట్రియాసిస్, ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ, హార్మోన్ల అసమతుల్యత, గర్భనిరోధక పరికరాలు వాడటం, గర్భనిరోధక మాత్రల వల్ల కూడా ఈ సమస్య వచ్చే అవకాశం ఉంది.

డిస్మెనోరియా: స్త్రీ సాధారణ దినచర్యలను ప్రభావితం చేసేంతటి తీవ్రమైన పొత్తికడుపు నొప్పి, నెలసరి సమయంలో రావడాన్ని డిస్మెనోరియా అంటారు.

కారణాలు: ఎండోమెట్రియాసిస్, గర్భాశయంలో కణితులు, అండాశయంలో నీటి తిత్తులు, హార్మోన్ల అసమతుల్యతలు.

హెూమియోకేర్ ఇంటర్నేషనల్ చికిత్స: హెూఇయోకేర్ ఇంటర్‌నేషనల్‌లో ఎలాంటి హార్మోన్ల సప్లిమెంటేషన్ లేకంఉడా కేవలం జెనెటిక్ కాన్‌స్టిట్యూషనల్ పద్ధతిలో జరిపే చికిత్స ద్వారా రుతుచక్ర సమస్యలకు మూల కారణమైన హార్మోన్ల అసమతుల్యతను, పీసీఓడీతో పాటుగా గర్భాశయం ఇతర సమస్యలను సరిచేసి ఆరోగ్యంగా ఉండేలా ఎటువంటి సైడ్‌ఎఫెక్ట్స్ లేకుండా రుతుచక్ర సమస్యలను సరిజేసే అవకాశం ఉంది.

# ప్రీమెచ్యూర్ డెలి'వర్రీ'

మాత ృత్వం ఓ వరం అని ప్రతి తల్లీ భావిస్తుంది. కడుపులో బిడ్డ కదులుతుంటే అమితానందం పొందుతుంది. 40 వారాలపాటు గర్భంలో ఉన్న శిశువుకు తానే ఊపిరి అవుతుంది. తొమ్మిది నెలలు నిండారా మోసి పండంటి బిడ్డకు జన్మనివ్వడంలో మాత ృత్వాన్ని అనుభవిస్తుంది. నెలలు నిండకుండానే బిడ్డను కనాల్సిన పరిస్థితి వస్తే ఒక్కసారిగా ఆందోళన చెందుతుంది. ఆ బిడ్డ జన్మించి.. కోలుకుని.. సాధారణ స్థితికి వచ్చేంతవరకు ఆ తల్లి కంటిపై కునుకు ఉండదు. ఈ మధ్య కాలంలో జరుగుతున్న ప్రసవాల్లో 20 శాతం ప్రీమెచ్యూర్ డెలివరీలు ఉండడం ఆందోళన కలిగించే అంశం. ప్రీమెచ్యూర్ సమస్యలు, కారణాలపై, నివారణపై వైద్యుల సలహాలతో మీకోసం..

ప్రతి మహిళా మాతృత్వాన్ని కోరుకుంటుంది. పండంటి బిడ్డకు జన్మనిచ్చే తల్లి మోములో ఆనందం వర్ణనాతీతం. పొత్తిళ్ల లో బిడ్డ కదులుతుంటే ఆ తల్లి హృదయం ఉప్పొంగిపోతుంది. తల్లి కావడం అద ృష్ణం గా భావించే మాత ృమూర్తి పుట్టిన బిడ్డకు సమస్యలున్నాయంటే కల్లోల సాగరంలో చిక్కుకున్నట్లు భావిస్తుంది. ముఖ్యంగా నెలలు నిండకుండానే బిడ్డకు జన్మనిస్తే ఆ బిడ్డ కోలుకుని సాధారణ స్థితికి చేరుకునే వరకు ఆ తల్లి కంట కన్నీరు ఆగదు.

సాధారణ ప్రసవం ఆరోగ్యానికి చిహ్నం. తల్లీబిడ్డల ప్రాణాలకు భరోసా. అదే నెలలు నిండకుండానే బిడ్డ జన్మిస్తే బిడ్డకే కాదు.. తల్లికీ ఇబ్బందులే. ఇటీవల జిల్లాలో ప్రీమెచ్యూర్(నెలలు నిండకుండా) డెలివరీలు అధికంగా ఉండడం ఆందోళన కలిగించే అంశం. దాదాపు 20శాతం ప్రీమెచ్యూర్ డెలివరీలు జరుగుతున్నట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. ఆరోగ్యవంతమైన జనాభాతోనే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యం. అభివ ృద్ధికి అదే చుక్కాని. అటువంటప్పుడు ఆరోగ్య సమస్యలతో పిల్లలు జన్మిస్తే ఇబ్బందులే. ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు ఇప్పటికే ప్రభుత్వం 'కంగారు మదర్ కేర్' వంటి సెంటర్లను ప్రారంభించింది. మరిన్ని చర్యలతో తల్లీ బిడ్డకు భరోసా ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది.

మూడు కేటగిరీల్లో బేబీలు

ఎ) 32 నుంచి 37 వారాల మధ్య పుట్టిన వారు.వీరిలో రిస్క్ తక్కువగా ఉండి చిన్న చిన్న లోపాలతో ఎదుగుతారు

బి) 28 నుంచి 32 వారాలు మధ్య పుట్టిన వారు.వీరిలో రిస్క్ మధ్యస్తంగా ఉంటుంది.

సి) 28 వారాల లోపు పుట్టిన వారు వీరిలో హైరిస్క్ ఉంటుంది.

ఈ లపాలతో పుడతారు..

నెలలు నిండకుండానే పట్టిన చిన్నారుల్లో కొన్ని లోపాలు తలెత్తే అవకాశం ఉంది. శ్వాస కోశ, గుండె, కిడ్నీలకు సంబం ధించిన సమ స్యకు అవకాశాలు ఎక్కువ. ఇటు వంటి శిశు వులను దాదాపు నెలపాటు జాగ్రత్తగా చూసు కోగలిగితే ఆ తర్వాత ఆరోగ్యంగా జీవించేందుకు అవకాశం ఉంటుంది. కొంతమందిలో మానసిక అనారోగ్యం, కామెర్లు, నడవడం ఆలస్యం కావడం వంటివి జరుతుగాయి.

ప్రీమెచ్యూర్..అంటే..

గర్భం దాల్చిన 40 వారా ల తరువాత తల్లి బిడ్డకు జన్మనిస్తుంది. ఇందులో సాధారణంగా మూడు వారాలు అటూ ఇటూ ఉండే అవకాశం ఉం టుంది. కానీ 37 వారా లు పూర్తికాక ముందే శిశు వు జన్మిస్తే దాన్ని ప్రీ మెచ్యూర్ (నెలలు నిండకుండా) జననం అం టారు. ఇది తల్లీబిడ్డలు ఇద్దరికీ ప్రమాదకరం. ము ఖ్యంగా పిల్లల్లో పలు లోపాలు తలెత్తేందుకు అ వకాశం ఉంది.

ఇవీ కారణాలు..

బాల్యంలోనే పెల్లి చేయుడం, పోషకార లోపం (ముఖ్యంగా నెలలు నిండే చివరి మూడు నెలల్లో పోషకాహారం తప్పనిసరి), మేనరిక వివాహాల వల్ల

తల్లిదండ్రుల జీన్స్‌లో లోపాలు వల్ల గర్భిణికి ఇన్‌ఫెక్షన్లు సోకినా, ఎనీమియా (రక్తహీనత)తో బాధపడుతున్నా, రక్తపోటు, మధుమేహం ఉన్నా..

తల్లి గర్భంలో ఉమ్మ నీరు ఎక్కువ/ తక్కువగా ఉన్నా, తల్లికి రక్తస్రావం అధికంగా జరిగినా..

తల్లి టీబీ, ఆస్తమా సమస్యలతో ఉన్నా..

ఐవీఎఫ్ విధానంలో గర్భధారణ జరిగిన వారిలో..

మాయలో రక్తప్రసరణ సరిగ్గా లేనప్పుడు కూడా నెలలు నిండకముందే ప్రసవాలు జరిగే అవకాశం ఉంది. గర్భంలో ఉన్న శిశువుకు లోపాలు తలెత్తినా ప్రసవం చేయాల్సి ఉంటుందని వైద్యులు చెబుతున్నారు.

చికిత్స ఇలా..

శ్వాసకోశ ఇబ్బందులు ఉన్న చిన్నారులకు కృత్రిమంగా ఆక్సిజన్ అందిస్తారు. అవసరమైతే వెంటిలేటర్‌పై ఉంచుతారు. లంగ్స్ ఎదుగుదలకు ఇంజెక్షన్ చేస్తారు. గుండెలో రంధ్రాలు ఉన్న శిశువులకు ప్రత్యేక వైద్య చికిత్సలు అందిస్తారు. మెదడులో రక్తస్రావం అయి చిన్న రక్తం గడ్డలు ఏర్పడితే మందుల వాడితే సరిపోతుంది. ఎక్కువ రక్తస్రావం అయిన వారికి అంగవైకల్యం ఏర్పడే అవకాశాలున్నాయి.

ప్రీ మెచ్యూర్ బేబీలు తక్కువ బరువుతో ఉంటారు. అటువంటి సమయంలో వారి శరీర ఉష్ణోగ్రతను పెంచేందుకు ప్రత్యేకంగా ఇంక్యుబేటర్‌లో ఉంచి చికిత్స అందిస్తారు.

## నేను చిన్నారిని కాదు.. బికినీలో అవికాగోర్.. మంటలు పుట్టిస్తోందిగా..



'అవికాగోర్..' అనగానే అందరి మనసులో మెదిలేది 'చిన్నారి పెళ్లికూతరే'. మరికాస్త థింక్ చేస్తే.. నిండైన బొద్దుగుమ్మ కనిపిస్తుంది. కానీ.. ఇప్పుడు లేటెస్ట్ గా రిలీజ్ చేసిన తన పిక్ చూస్తే.. యూత్ కి పిచ్చెక్కడం ఖాయం! ఏకంగా.. టూ పీస్ బికినీతో ఈ అమ్మడు ఇచ్చిన ఫోజ్ ను చూసిన వారికి మైండ్ బ్లాంక్ అవుతోంది. బ్లూ కలర్ బికినీలో.. బ్లూయిష్ గా కనిపిస్తున్న నీటి ఒడ్డున పడుకొని అవికా చూపిస్తున్న అందాలు కుర్రకారు మతులు పోగొడుతోంది. 'ఏంటి.. ఈమె ఆమేనా..?' అని నోరెళ్లబెడుతున్నారు చాలా మంది. సిల్వర్ స్క్రీన్ పై.. సిల్వర్ జూబ్లీ సినిమా లెక్క ఆడాలంటే ఒకే పాత్రలో సెట్టైపోతే కుదరదు మరి! హీరోయిన్ గా ఎదగాలనుకుంటే అస్సలే కుదరు. తెరపై అందాలు ఆరబోయాలి.. హీరోతో ఘాటు రొమాన్సులు చేయాలి. అప్పుడే జనాల నోళ్లలో నానుతారు. నాలుగు ఛాన్స్ లు చెంతకొస్తాయి.

సో.. ఇలాంటి క్యారెక్టర్లకు నేను రెడీ అన్నట్టుగా.. లేటెస్ట్ పిక్ రిలీజ్ చేసింది ఈ హెూమ్లీ బ్యూటీ. తెలుగులో ఉయ్యాలా జంపాలా సినిమా చూపిస్త మావా రాజుగారి గది-3 సినిమాల్లో నటించిన అవికా.. ఆ తర్వాత తెరపై కనిపించలేదు. ఈ మూడు చిత్రాల్లోనూ పక్కింటి అమ్మాయిలా సంప్రదాయ బద్ధమైన గెటప్ లో కనిపించింది. ఇలాగే కంటిన్యూ అయితే కెరీర్ కే మోసం వస్తుందని భావించిందో ఏమోకానీ.. ఏకంగా బికినీ వేసి తనలోని మరో యాంగిల్ బయటపెట్టింది. అవికా పోస్ట్ చేసిన ఈ పిక్ సోషల్ మీడియాలో మంటలు పుట్టిస్తోంది. మరి ఇకనైనా ఈ అమ్మడికి అవకాశాలు ఎంతమేర తలుపు తడతాయో చూడాలి.

## ఈసారి వకీల్ సాబ్ టీజర్ డైలాగ్




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న వకీల్ సాబ్ టీజర్ కోసం చాలా నెలలుగా అభిమానులు ఎదురు చూస్తున్నారు. ఎట్టకేలకు ఈ టీజర్ కు ముహూర్తం కుదిరింది. సంక్రాంతి సందర్భంగా ఈనెల 14వ తారీకున టీజర్‌ను విడుదల చేయబోతున్నట్లుగా అధికారికంగా ప్రకటన వచ్చింది. టీజర్ పై అంచనాలు భారీగా ఉన్నాయి. ఇప్పటికే షూటింగ్ పూర్తి అవ్వడంతో టీజర్ ఎడిటింగ్ లో దర్శకుడు బిజీగా ఉన్నాడు. దిల్ రాజు ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. బాలీవుడ్ పింక్ కు రీమేక్ అయిన ఈ సినిమాను కమర్షియల్ టచ్ ఇచ్చి రీమేక్ చేస్తున్న విషయం తెల్సిందే. ఈ సినిమా ప్రారంభం నుండి లీక్ ల సమస్య వెంటాడుతూనే ఉంది. టీజర్ లో రాబోతున్న డైలాగ్ ఒకటి ఇప్పుడు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. టీజర్ లో మెట్రో రైలు ఫైటింగ్ సీన్ ఒకటి ఉంటుందట. ఆ సందర్భంగా పవన్ కోర్టులో కోట్ వేసుకుని వాదించగలను.. బయట కోట్ తీసి వాయించగలను అంటూ డైలాగ్ చెప్తాడట. ఆ ఫైట్ కాస్త ఫన్నీగా కూడా ఉంటుందని అంటున్నారు. టీజర్ లో ఆ డైలాగ్ తో పాటు కొన్ని యాక్షన్ సీన్స్ మరియు కోర్టు సన్నివేశంను ఒక షాట్ వేయబోతున్నారట. పవన్ ఏం చేసినా కూడా అభిమానులు చొక్కాలు చించుకోవడం ఖాయం. అలాంటిది ఇలాంటి పంచ్ డైలాగ్ లు వేస్తే ఇంకేమైనా ఉందా.. ఖచ్చితంగా ఈ టీజర్ కు పవన్ అభిమానులు రికార్డులు కట్టబెట్టడం ఖాయం అంటున్నారు.

## భార్యామణి బర్త్ డే సెలబ్రేషన్స్ లో యూత్ స్టార్..!




టాలీవుడ్ యువ హీరో నితిన్ తన ప్రియసఖి షాలిని ని వివాహం చేసుకొని ఓ ఇంటివాడైన సంగతి తెలిసిందే. లాక్ డౌన్ టైంలో జులై 26న వీరి వివాహం కుటుంబ సభ్యులు.. కొద్దిమంది సన్నిహితులు అతిథుల సమక్షంలో జరిగింది. ప్రస్తుతం సినిమా షూటింగ్స్ తో బిజీగా ఉన్న నితిన్ తన సతీమణి పుట్టినరోజు వేడుకను ఘనంగా సెలబ్రేట్ చేశాడు. పెళ్లి తర్వాత వచ్చిన భార్యామణి బర్త్ డేని క్లోజ్ ఫ్రెండ్స్ కలిసి జరిపినట్లు తెలుస్తోంది. ఈ పార్టీకి హాస్యనటుడు వెన్నెల కిషోర్ – 'భీష్మ' దర్శకుడు వంశీ కుడుముల కూడా హాజరయ్యారు. వెన్నెల కిషోర్ దీనికి సంబంధించిన ఓ ఫోటోని సోషల్ మీడియా మధ్యమాలలో పోస్ట్ చేస్తూ షాలిని కి బర్త్ డే విషెస్ తెలియజేసాడు. ఇందులో నితిన్ – షాలిని దంపతులతో పాటు వెన్నెల కిషోర్ – వంశీ కుడుముల కనిపిస్తున్నారు. ఇంతకముందు నితిన్ తన భార్యకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ 'నా లవ్లీ వైఫ్ కి బర్త్ డే విషెస్.. నేను నీతో గడిపిన సమయాలు నా రోజులోని సంతోషకరమైన క్షణాలు' అంటూ ట్వీట్ చేశాడు. దీనికి తన సతీమణితో కలసి దిగిన ఓ ఫోటోను షేర్ చేశాడు. ఇక సినిమాల విషయానికొస్తే నితిన్ ప్రస్తుతం వెంకీ కుడుముల దర్శకత్వంలో 'రంగ్ దే' సినిమాలో నటిస్తున్నాడు. అలానే చంద్రశేఖర్ ఏలేటి దర్శకత్వంలో 'చెక్' అనే సినిమా చేస్తున్నాడు. వీటితో పాటు మేర్లపాక గాంధీతో కలిసి 'అంధాదున్' తెలుగు రీమేక్ లో నటించనున్నాడు. ఇవి పూర్తైన తర్వాత కృష్ణ చైతన్య దర్శకత్వంలో 'పవర్ పేట' అనే సినిమా చేయనున్నాడు.

## నేను ఎక్కడున్నానో చెప్పుకోవాలోచ్ : రకుల్




రకుల్ ప్రీత్ సింగ్ శరీర సౌష్టవాన్ని గమనిస్తే.. ఓ అద్భుతమైన చేతివాటం కలిగిన శిల్పి చెక్కిన శిల్పంలా కనిపిస్తుంది. మిస్ వరల్డ్ మెజర్ మెంట్స్ 34-26-34 స్ట్రక్చర్ తో ఫ్యాన్స్ ను మెస్మరైజ్ చేస్తుంది ఈ భామ. అయితే.. ఇదంతా ఊరికే వచ్చిన షేప్ కాదు. దీనివెనుక ఎంతో శ్రమ అంతకు మించిన పట్టుదల ఉన్నాయి. మార్నింగ్ మార్నింగే జిమ్ లో కసరత్తులు చేసే ఈ అమ్మడు.. ఆ తర్వాత యోగాసన్నాలు వేస్తుంది. ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యాయామానికి గ్యాప్ ఇవ్వదు. షూటింగ్ లకు బ్రేక్ ఇచ్చినప్పటికీ.. బాడీ ఎక్సర్ సైజ్ కు మాత్రం బ్రేక్ ఇవ్వదు ఈ బ్యూటీ. ఎక్కడ ఉన్నా.. ఆసనాలు మాత్రం వేసి తీరుతుంది. ఇందుకు సంబంధించిన ఓ లేటెస్ట్ పిక్ ను అభిమానులతో పంచుకుంది రకుల్. అయితే.. గతంలోనూ తన ఫిట్ నెస్ ఫొటోలు యోగా పిక్స్ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది ఈ బ్యూటీ. కానీ.. ఈ సారి పోస్ట్ చేసిన ఇమేజ్ మాత్రం.. చూసే వారితో 'ఔరా' అనిపిస్తోంది. ఈ లెటెస్ట్ పిక్.. గత చిత్రాలను ఓవర్ టేక్ చేసింది. యెగాసనాల్లో మోస్ట్ పవర్ ఫుల్ 'హలాసనం' వేసి ఆశ్చర్యపరిచింది రకుల్. ఈ ఫొటో చూసిన అందరూ.. రకుల్ ఫ్లెక్సిబుల్ బాడీ పై ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ ఫొటోను పోస్ట్ చేసిన రకుల్.. "నేను ఎక్కడ ఉన్నాను?" అంటూ కోట్ యాడ్ చేసింది. ఇక రకుల్ సినిమాల గురించి చూస్తే.. ప్రస్తుతం బాలీవుడ్ లో హీరో అజయ్ దేవ్ గన్ సరసన 'మేడే' చిత్రంలో నటిస్తోంది. ఆ తర్వాత దర్శకుడు ఇంద్ర కుమార్ "థాంక్ గాడ్" పేరుతో తెరకెక్కిస్తున్న చిత్రంలోనూ నటిస్తోంది. ఇందులో కూడా అజయ్ దేవగన్ హీరోగా నటిస్తున్నారు. ఈ మూవీ షూటింగ్ ఈనెల 21నుంచి మొదలుకానుంది. సిద్ధార్థ్ మల్హోత్రా కూడా నటిస్తున్న ఈ సినిమాను టీ-సిరీస్ భూషణ్ కుమార్ నిర్మిస్తున్నారు.

## ప్రభాస్ అభిమానుల ఎదురు చూపులకు తెర పడేది ఎప్పుడో?




సౌత్ సినీ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న సినిమాలు కేజీఎఫ్ 2.. రాధేశ్యామ్. ఈ రెండు సినిమాల కోసం యావత్ దేశం మొత్తం సినీ అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు అనడంలో సందేహం లేదు. ఈ రెండు సినిమాలతో పాటు వకీల్ సాబ్ సినిమా కోసం కూడా పవన్ అభిమానులు ఎంతో ఉత్కంఠతతో ఎదురు చూస్తున్నారు. ఈ మూడు సినిమాలు గత ఏడాది రావాల్సినవే అయినా కూడా కరోనా కారణంగా ఈ ఏడాదికి షిఫ్ట్ అయ్యాయి. ఈ మూడు సినిమాల టీజర్ ల కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఎట్టకేలకు కేజీఎఫ్ 2 టీజర్ వచ్చేసింది. ఊహించినట్లు గానే కేజీఎఫ్ 2 టీజర్ అంతకు మించి అన్నట్లుగా ఉంది. అద్భుతం గా ఉన్న టీజర్ సినిమాపై అంచనాలను మరింతగా పెంచింది. ఇక వకీల్ సాబ్ టీజర్ ను సంక్రాంతి కానుకగా జనవరి 14న విడుదల చేయబోతున్నట్లుగా ప్రకటించారు. కాని ఇప్పటి వరకు రాధే శ్యామ్ టీజర్ విషయంలో మాత్రం క్లారిటీ లేదు. రాధేశ్యామ్ షూటింగ్ పూర్తి అయ్యిందనే వార్తలు వస్తున్నాయి. అయినా కూడా అప్ డేట్ విషయంలో మాత్రం క్లారిటీ ఇవ్వడం లేదు. టీజర్ సంక్రాంతికి వస్తుందని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మరి ప్రభాస్ అభిమానుల ఎదురు చూపులకు సంక్రాంతికి తెర పడేనా లేదంటే ఉగాది వరకు వెయిట్ చేయాల్సి రావచ్చా అనేది ఒకటి రెండు రోజుల్లోనే క్లారిటీ రాబోతుంది.

## నాన్ స్టాప్ గా 20 ఏళ్లు పూర్తిచేసిన శ్రియ



ఎప్పుడూ ఒకే భంగిమలో నిలబడటం కష్టమనిపించి కాస్తంత కాలు .. చేయి కదిలించడానికి ప్రయత్నించే అజంతా శిల్పంలా శ్రియ కనిపిస్తుంది. అందం అంటే ఇలా ఉంటుంది .. ఆకర్షణ అంటే అలా ఉంటుంది అని తెరపై తనని చూసి చెప్పుకునేలా శ్రియ చేసింది. సాధారణంగా కెరియర్ ను మొదలుపెట్టిన తరువాత ఎక్కడో అక్కడ కొంత గ్యాప్ వస్తూ ఉంటుంది. కానీ అసలు గ్యాప్ అనేది రానీయకుండా శ్రియ ఇరవై ఏళ్ల పాటు కెరియర్ ను లాక్కొచ్చిందంటే అది సాధారణమైన విషయమేం కాదు. తన బాడీ షేప్ లోను ఎలాంటి మార్పులు రాకుండా చూసుకోవడం మరో విశేషం. 'ఇష్టం' సినిమాతో తెలుగు తెరకి పరిచయమైన శ్రియ చకచకా అవకాశాలను అందుకుం ది. 'సంతోషం' .. 'నువ్వే నువ్వే' .. 'ఠాగూర్' .. 'నేనున్నాను' .. వంటి సినిమాలు ఆమె కెరియర్ ను పరుగులు పెట్టించాయి. ఒక వైపున యువ హీరోలతో ఆడిపాడుతూనే మరో వైపున సీనియర్ స్టార్ హీరోల సరసన సైతం మెప్పించింది. తెలుగు .. తమిళ .. మలయాళ .. కన్నడ .. హిందీ సినిమాలు చేస్తూ ఎక్కడా గ్యాప్ రాకుండా చూసుకుం ది. ఒకానొక దశలో తెలుగు ప్రేక్షకులతో గ్యాప్ పెరుగుతుందని భావించిన ఆమె ఆ వెంటనే 'గోపాల గోపాల' .. 'గౌతమీ పుత్ర శాతకర్ణి' .. 'పైసా వసూల్' సినిమాలతో బ్యాలెన్స్ చేసింది. యితే ఇటీవల కాలంలో సీనియర్ హీరోల ప్రాజెక్టులలో ఆమె పేరు వినిపించకపోవడం ఆశ్చర్యమే. ప్రస్తుతం రెండు తమిళ సినిమాలు చేస్తున్న ఆమె తెలుగులో మాత్రం ఇటీవలే 'గమనం' చేసింది. డిఫరెంట్ కాన్సెప్ట్ తో రూపొందిన ఈ సినిమాలో ఆమె 'వినికిడి లోపం' కలిగిన పాత్రలో నటించిం ది. ఈ పాత్ర తనకి మంచి పేరు తెస్తుందని ఆమె భావిస్తోంది. త్వరలోనే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆల్రెడీ 20 ఏళ్ల కెరియర్ ను చూసేసిన శ్రియ .. 60కి పైగా సినిమాలు చేసేసిన శ్రియ ఇంకా పోరాడుతూనే ఉండ టం విశేషం. అది ఆమె అంకితభా వానికి నిదర్శనం.

## 'అల్లుడు అదుర్స్' ప్రీపోస్టుపోన్ కాబోతుందా..??



అల్లుడుశీను సినిమాతో తెలుగు ఇండస్ట్రీలో కథానాయకుడుగా అరంగేట్రం చేసాడు బెల్లంకొండ సాయి శ్రీనివాస్. ప్రొడ్యూసర్ బెల్లంకొండ సురేష్ కొడుకుగా ఎంట్రీ ఇచ్చిన శ్రీనివాస్ నటనపరంగా చాలా విమర్శలు ఎదుర్కొన్నాడు. కానీ సినిమా సినిమాకి తన యాక్టింగ్ స్కిల్స్ మెరుగు పరుచుకుంటూ మంచి గుర్తింపు సొంతం చేసుకున్నాడు. ఈ యువహీరో చివరిగా నటించిన రాక్షసుడు సూపర్ హిట్ తర్వాత ప్రస్తుతం అల్లుడు అదుర్స్ అనే ఫుల్ లెంగ్త్ వినోదభరిత సినిమాలో నటించాడు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 15న విడుదల చేయబోతున్నట్లు ప్రకటించారు మేకర్స్. అలాగే మోషన్ పోస్టర్స్ లిరికల్ సాంగ్స్ ట్రైలర్ లతో ఇప్పటికే ప్రమోషన్స్ తో ఫుల్ బిజీగా ఉన్నారు చిత్రబృందం. ఇప్పటికే 15న రాబోతుందని అంతా ఫిక్సై సన్నద్ధం అవుతున్నారు. అయితే తాజా సమాచారం ప్రకారం.. అల్లుడు అదుర్స్ 15 వరకు వెయిట్ చేయకుండా ఇంకాస్త ముందుగానే థియేటర్లలోకి వచ్చే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తుంది. క్రాక్ సినిమా సంక్రాంతి బరిలో అని చెప్పి జనవరి 9కి ప్రీపోస్టుపోన్ అయింది. అలాగే అల్లుడు అదుర్స్ కూడా 15 నుండి 14కు పోస్టుపోన్ అయ్యే అవకాశం ఉందట. అంటే రెడ్ సినిమాకు పోటీగా నిలుస్తుందని భావిస్తున్నారు. జనవరి 14న సంక్రాంతి పండుగ సందర్భంగా అల్లుడు అదుర్స్ రామ్ రెడ్ సినిమాలు తాడోపేడో తేల్చుకునే సూచనలు కనిపిస్తున్నాయి. కానీ ఇంకా అల్లుడు అదుర్స్ ప్రీపోస్టుపోన్ గురించి అధికారిక ప్రకటన మాత్రం రాలేదు. ఈ వారంలో ఎప్పుడైనా రిలీజ్ తేదీ గురించి ప్రకటించే అవకాశం ఉంది. ఈ సినిమాకు సంతోష్ శ్రీనివాస్ దర్శకత్వం వహించగా నభా నటేష్ అను ఇమ్మానుయేల్ హీరోయిన్లుగా నటించారు. చూడాలి మరి అల్లుడు అదుర్స్ సంక్రాంతికి ఎలా సందడి చేయనుందో..!!

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989